ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారము, మార్చి 24, 2006

12 వ శా.స. VI స. వాల్యూం -- V నంబరు --3

శక సంవత్సరము - 1928, చైత్రం - 3

## FRIDAY, THE 24th MARCH, 2006

**12 L.A. VI S. VOL-- V No. - 3**

**3 - Chaitra, 1928 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్  శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి)  కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ   కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ  డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఆరవ సమావేశము : ఇరవై ఏడవరోజు )
శుక్రవారము, మార్చి **24, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప  సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీ సమర్పణ
6. సభాసమక్షంలో ఉంచిన పత్రములు
7. సభా కార్యక్రమము


&&&&&&

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Sri G. Sayanna Garu and others regarding non- release of scholarships to S.C. and S.T. students and the poor state of affairs of welfare hostels is disallowed.
2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding the implementation of G.O. 610 and the Report of Girglani Commission within a stipulated time as G.O.72 has been kept in abeyance is disallowed.
3. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding exploitation of rural women by Micro Finance Companies is disallowed.
4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding exploitation of poor farmers by Micro Finance Companies leading to migration and suicides is disallowed.
5. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding fixation of capacitors and foot valves for the agricultural pump sets at Government cost in view of poor economic position of farmers is disallowed.
6. Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding a special package of Rs.150 crores for all round development of Metpalli Constituency is also disallowed.

Now we are going into the Question Hour. Question No.5041,

( టిడిపి సభ్యులు వారి సీట్ల వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్: సాయన్నగారు మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద సోషల్ వెల్ఫేర్ డిమాండ్సులో మాట్లాడండి. సోషల్‌వెల్ఫేర్ ఈ రోజు ఎజెండాలో ఉంది. మీరు మాట్లాడండి.

శ్రీచాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): వడ్డీ విపరీతంగా వసూలు చేస్తున్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): అధ్యక్షా, ......

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): గిర్‌గ్లానీ కమీషన్‌కు సంబంధించి ...........

(టిఆర్ఎస్ సభ్యులు గిర్‌గ్లానీ కమీషన్‌కు సమాచారం అందించని శాఖలలో స్థానికేతర ఉద్యోగుల గుర్తింపు ప్రక్రియను వెంటనే చేపట్టాలి, గిర్‌గ్లానీ నివేదిక అమలుకు నిర్దిష్ట కాలపరిమితి విధించాలి, గిర్‌గ్లాని కమీషన్‌కి సమాచారం అందించని శాఖల అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి, రాష్ట్రపతి ఉత్తర్వుల బేఖాతరు తీవ్ర రాజ్యాంగ ఉల్లంఘన అనే ప్లకార్డులను ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

(టిడిపి సభ్యులు వెల్‌వద్దకు వచ్చి ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్ః ఇఫ్ ఐ రిమెంబర్, మైక్రో ఫైనాన్సు రిలేటెడ్‌కు సంబంధించి ప్రభుత్వం స్టేట్‌మెంట్ చేస్తానన్నట్టు ఉంది. I will sort it out. I will list it. Today is Friday. Lot of agenda is there. Demands are also listed.

(అంతరాయం)

ఈ రోజు డిమాండ్సులో ఉంది. ఎస్‌సి, ఎస్‌టి స్కాలర్‌షిప్స్ ఇష్యూ సోషల్‌వెల్ఫేర్ డిమాండ్సులో మాట్లాడండి. విజయరామారావు క్వశ్చన్ అవర్.......

శ్రీ నోముల నర్సింహయ్యః రు.5 నుండి రు.10 ల వడ్డీ సర్.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, దయచేసి నేను గౌరవసభ్యులను ప్రార్థించేది డిమాండ్సు మీద చర్చలో మీరు తప్పనిసరిగా ఈ అంశం లేవనెత్తాలి. ప్రభుత్వం సమాధానం చెబుతుంది. ప్రభుత్వం .......

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఆల్‌రెడీ లిస్ట్ అయి ఉంది. ఎస్‌సి, ఎస్‌టికి సంబంధించి ఈరోజు ఎజెండాలో ఉంది. బ్యాక్‌వర్డ్‌క్లాసెస్ 304 లిస్ట్ అయి ఉంది. All are listed in the agenda. Kindly cooperate. Let us go into the question hour.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, నర్సింహయ్యగారు, చాడా వెంకట రెడ్డిగారు మైక్రో ఫైనాన్సు సంస్థల వల్ల మోసపోయిన దాని గురించి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. ప్రభుత్వం కూడా సీరియస్ పరిశీలన చేస్తుంది. 1, 2 సమావేశాలు జరిగాయి. సభ ముగిసేలోపల మరల మీకు వివరిస్తాము.

ఉ. 8.40

ఏ విషయాన్ని అయినా వివరించడానికి మాకు దయచేసి అవకాశం ఇస్తే అందరికీ సమాధానం చెప్పడానికి, సంజాయిషీ చెప్పడానికి ఆస్కారం ఉంటుంది. మా మాట వినబడకుండా చెయ్యడమే వారి ధోరణి అయితే ఎవరికీ జవాబు చెప్పడానికి అవకాశం ఉండదు. ఇలాంటి ధోరణితో నేను విచారిస్తున్నాను.

(అంతరాయం)

MR. SPEAKER: Now, Question Hour. After Question Hour, during the tea break, we will sort it out.

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

మిస్టర్ స్పీకర్: ఇది క్వశ్చన్ అవర్. టీ బ్రేక్‌లో నా ఛేంబర్స్‌లో వచ్చి కలవండి. మీరు లేవనెత్తిన అంశాలు అనేకం ఉన్నాయి. ప్రతి అంశాన్ని చర్చించడానికి ఈ విధంగా స్కోప్ ఉందని చెప్పాను. In spite of that...... చర్చించడానికి మార్గాలు ఉన్నాయి. I am sorry. This is not proper.

అవునండీ నేను చెప్పాను కదా! You can meet me in my Chambers. I will sort it out అని. Now, I am sorry.

ఈరోజు నాన్ అఫీషియల్ డే. ఇవన్నీ చర్చించడానికి స్కోప్ ఉంది.  నా ఛేంబర్స్‌కి రండి నేను సార్ట్ అవుట్ చేస్తాను. There are so many issues before the House. Now, please get back to your seats.

(INTERRUPTIONS CONTINUED)

The House cannot run like this. Please get back to your seats.

(CONITNUED INTERRUPTIONS)

The House is adjourned for ten minutes.

(Then the House adjourned at 8.43 a.m.)

(సభ తిరిగి ఉ.8.45 నిమిషములకు ప్రారంభమయినది)

(గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

(టిఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులు పట్టుకొని పోడియం దగ్గరకు వచ్చి 610 జివోను వెంటనే అమలుచేయాలని నినాదాలు చేశారు)

మిస్టర్ స్పీకర్: విజయరామారావుగారూ నేను చెబుతున్నాను.  I request the Members to kindly get back to their seats.  I have already made it very clear.  We will sort it out.

Dr. G. VIJAYA RAMA RAO: The Government was reacting on several issues.  Let the Government react on our issue also.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, 610 జీవోను ప్రభుత్వం అమలుచేయాలని స్పష్టంగా క్యాబినెట్‌లో తీర్మానం చేసింది . అయితే సుమారు ఒక నూరుమంది శాసనసభ్యులు ప్రభుత్వానికి ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారని వార్త చదివా. నేను యాక్చ్యువల్‌గా దానిలో ఏమి డ్రాఫ్టు చేశారనేది కూడా చూడలేదు. గవర్నమెంటుకు సంబంధించిన we are committed for implementation of GO Ms. No. 610. అయితే వారు రిప్రజెంట్‌షన్‌లో ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్‌ను దృష్టిలో పెట్టుకొని అమలుచేయమన్నారు తప్ప 610 జీవోకు వ్యతిరేకమని నేను అనుకోవడంలేదు. but in any way, the commitment of the Government is very clear. The Cabinet has taken a decision. ఎవరైనా క్యాబినెట్ డెసిషన్ అయిన తర్వాత కూడా సలహాలు గానీ, లేదా వ్యతిరేకత గానీ, అనుకూలత గానీ ఒక రిప్రజెంట్‌షన్ ఇస్తే ఆ రిప్రజెంటేషన్ ప్రభుత్వ వ్యూ అని మాత్రం కాదు. The stand of the Government is very clear. దయచేసి ఎవరూ అలా భావించలేదు. 610 జీవోను అమలుచేయాలని గవర్నమెంటు తీర్మానం చేసింది. గౌరవనీయ మిత్రులు దయచేసి అర్థం చేసుకొని మనం మిగిలిన అంశాలు టేకప్ చేద్దాం .

MR. SPEAKER: I request the Members to please go back.

( టిడిపి సభ్యులు నినాదాలు చేయసాగారు)

ఈ రోజు చర్చ ఉందండి. already it is listed. మీరు లేవనెత్తిన అంశం ం రోజు లిస్ట్‌లో ఉందండి. దయచేసి కోపరేట్ చేయండి. now we are in question hour.. ఆల్రెడీ లిస్టెడ్ అండి ఈరోజు బీసీ వెల్ఫేర్ 304లో ఉంది ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ ఆల్‌రెడీ డిమాండ్స్‌లో లిస్ట్ అయింది. దయచేసి కోపరేట్ చేయండి. It is already listed. We will take it up. మినిస్టర్‌గారూ.

( అంతరాయం)

As far as the welfare of the weaker sections is concerned the BC welfare is there in the 304. . ఇప్పుడు ఒక్క నిమిషం అండి. బీసీ వెల్ఫేర్ ఈ రోజు ఆల్‌రెడీ లిస్ట్ అయింది. ఎస్సీ, ఎస్టీ స్కాలర్‌షిప్ ఇస్యూ మీరడుగుతున్నారు. today Social Welfare Demands are already listed. అది అజెండాలో ఉంది. మీరు ఒకసారి చూడండి. దయచేసి దానిని టేకప్ చేద్దాం . It is already listed. Definitely, we will take it up. kindly cooperate.

ఉ.9.10

శ్రీ కె. రోశయ్య: బిసిలకు కాని ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీల వెల్ఫేర్ పట్ల ప్రభుత్వానికి ఒక కమిట్‌మెంట్ ఉంది. వారికి కావలసినంత తోడ్పాటు ఇవ్వగలుగుతున్నామా? అంటే అది వేరే విషయం ఇది పెంచాలని వారికి న్యాయం జరగాలని ఆందోళన చేస్తున్న విషయం ప్రభుత్వం గమనంలోకి తీసుకుంటుంది. దీనిపై చర్చించే అవకాశం ఉంది. చర్చించేటప్పుడు ఇంకా వివరాలు ఇవ్వండి. ప్రభుత్వం మీ వివరాలను ఆలోచనలను అన్ని పరిగణనలోనికి తీసుకొని చేతనైనంత మేరకు ఈ వర్గాల వారికి న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తాము.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## సెట్విన్‌లో అవకతవకలు

ప్రశ్న నెం: 22 (5041)

సర్వశ్రీ(టి.పద్మారావు(సికింద్రాబాద్), నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్), కె . నగేష్ (ఆలేరు), బండారి శారారాణి(పరకాల) – గౌరవనీయులైన రెవిన్యూ, యువజన సర్వీసుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) సెట్విన్‌లో జరిగిన ఇఅవకతవకలపై సిబిసిఐడి నివేకను సమర్పించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

ఇ) అట్టి అవకతవకలకు పాల్పడిన ఇఅధికారులపై తీసుకున్న చర్య ఏమిటి?

**రెవిన్యూ, యువజన సర్వీసుల శఖమంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

అ) అవునండీ.

ఆ) మార్జిను పైకం రికవరీకి సంబంధించి క్షేత్ర సిబ్బందికి అందిన వసూళ్ల మొత్తంనుండి రూ.8,46,329/–లు దుర్వినియోగం అయినట్లు కనుగొనడం జరిగింది.

ఇ) సంబంధిత సిబ్బంది సభ్యులను సస్పెండు చేయడమయింది. గౌరవ హైకోర్టు సదరు ఉత్తరువులను కొట్టివేసి, క్రమశిక్షణాధికారి అంటే సెట్విన్ ఎం .డి.కి క్రమశిక్షణా చర్య తీసుకునే స్వేచ్ఛ ఉన్నదని కూడా స్పష్టచేసింది. తదనుసారంగా, నియమావళిననుసరించి చర్య తీసుకుని శిక్ష విధించడమయింది.

శ్రీ టి. పద్మారావు: అధ్యక్షా, సెట్‌విన్ సంస్థలో కొంతమంది అధికారులు నియమనిబంధనలను అతిక్రమించి 170 జాయింట్ వెంచర్సును ప్రోత్సహిస్తే సంస్థకు చెందిన లక్షలాది రూపాయలు వాడుకున్నది వాస్తవమా, కాదా? ఈ జాయింట్ వెంచర్సును చేయాలంటే సంస్థ మేనేజింగ్ కమిటీ అనుమతి తప్పనిసరిగా ఉండాలి. కమిటీ లేకపోతే ప్రభుత్వానికి పంపించి అనుమతి పొందాలని రూల్సులో ఉంది. ఈ రూల్సును తుంగలో తొక్కి భారీ మొత్తంలో నిధులను దోచుకున్న విషయం వాస్తవమా, కాదా? ఈ సెంటర్సు మూతపడే పరిస్థితి వచ్చింది. గత 16 సంవత్సరాలనుండి ఈ సంస్థకు ఆడిట్ జరగలేదనేది వాస్తవమా, కాదా? 2001లో అప్పటి గవర్నర్ రంగరాజన్‌గారు సెట్విన్‌ను విజిట్ చేసి 40 నిమిషాలు సంస్థలో గడపడం జరిగింది. దానికిగాను రు. 3 లక్షలు కూడా ఖర్చు కాకపోయినా రు.30 లక్షలు ఖర్చు పెట్టామని అధికంగా బిల్సు పెట్టి డబ్బు దోచుకున్న విషయం వాస్తవమా, కాదా? సస్పెండ్ అయిన వారిని అదే సంస్థలో ప్రమోషన్సు ఇచ్చి రీఅపాయింట్‌మెంట్ చేసి అందలాలు ఎక్కిస్తే ఈ సంస్థ నాశనం అవుతుంది. 1970లో చెన్నారెడ్డిగారి హయాంలో ఉద్యోగావకాశాలు కల్పించాలని ఒక డ్రైవరు, కండక్టరు, క్లీనరుతో ఒక బస్సుకు అలాట్ చేసి , మార్జిన్ మనీ ప్రభుత్వం పెట్టి , 75 బస్సులతో సెట్విన్ నడపడం మొదలు పెట్టింది. దానిలో ఇప్పటి వరకు 23 బస్సులకు టాక్సు కట్టలేదని ఆర్‌టిఏ వారు స్వాధీనం చేసుకొని , వాటికి ఆక్షన్ పెట్టి సొమ్ము రికవరీ చేసుకున్నారు. మిగిలిన 52 బస్సుల అడ్రసు లేదు. అవి నడుస్తున్నాయా, ఆ బస్సులు ఏమయ్యాయి? నిరుద్యోగ యువకులను దృష్టిలో పెట్టుకొని ఒక్కొక్క బస్సుకు ముగ్గురిని చొప్పున అలాట్ చేసి 75 బస్సులలో 200 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తే , వారి ఉద్యోగావకాశాలు దెబ్బతిన్నాయి. 100 బస్సులకు పర్మిట్సు ఇచ్చారు. 75 బస్సులకు పర్మిట్సు ఇస్తే మిగిలిన 25 బస్సులకు పర్మిట్సు ఎవరికి అందచేశారు? ఈ కుంబకోణంలో ఉన్న అధికారులకు ప్రమోషన్ ఇచ్చి రీఇన్‌స్టేట్ చేయడం జరిగింది. సంబందిత సభ్యులను సస్పెండ్ చేయడమైందని, ఎమ్‌డి క్రమశిక్షణచర్య తీసుకునే అధికారం ఉందని సస్పెండ్ చేసింది. సెట్విన్ ఆఫీసులో రూమ్ రిపెయిర్ చేయాలంటే రు.5 లక్షలు ఖర్చు అయిందని దొంగ బిల్లులు పెట్టి ఈ సొమ్మును డ్రా చేసుకున్నారు. ప్రభుత్వం డబ్బును కొల్లగొట్టారు. ఆ అధికారుల ఆస్తులను జప్తు చేసి రికవరీ చేస్తుందా, లేదా?

శ్రీ ధర్మాన ప్రసాదరావుః ఇది 1994లో రు.3 లక్షలు అవకతవకలు జరిగాయని ఒక తెలుగు దినపత్రికలో ఆనాడు ప్రకటన ప్రచురించడం జరిగింది. దానిని బేస్ చేసుకొని సెక్రటేరియట్‌లో అకౌంట్సు ఆఫీసర్ ప్రకాశరావును విచారణ చేయమన్నది. ఆనాటి సెట్విన్ జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ అతనితో కూడా కాలపరిమితి విచారణ జరిపించడం జరిగింది. ఎసిబి చేసిన విచారణలో రు.7.20 లక్షలు దుర్వినియోగం అయినట్టుగా ఎస్టాబ్లిష్ చేయబడింది. దానిని దృష్టిలో పెట్టుకొని ఐదుగురిని 96లో సస్పెండ్ చేయడం జరిగింది. లింగమూర్తి, డిప్యూటి మేనేజర్, అనంతాచారి– అసిస్టెంట్ మేనేజర్, సుశీల దేవి – అసిస్టెంట్ మేనేజర్, ఈశ్వర్‌రావు –సీనియర్ అసిస్టెంట్, విజయ రవీందర్ – జూనియర్ అసిస్టెంట్‌లను సెట్విన్ ఎమ్‌డి సస్పెండ్ చేశారు. 1997లో సస్పెన్షన్ కాలం ముగియడంతో , వారు రీఇన్‌స్టేట్ చేయమని ప్రభుత్వం దగ్గరకు వచ్చారు. ప్రభుత్వం మరల వారి సస్పెండ్ చేయమన్నది. దీనిపై అనంతాచారిగారు హైకోర్టులో రిట్‌పిటిషన్ వేశారు. దీనిపై చాలా కథ జరిగింది. హైకోర్టు ప్రభుత్వం ఇచ్చిన జిఒను రద్దు చేస్తూ చార్జ్ మెమోలపై ఆఖరి ఉత్తర్వు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. లింగమూర్తి మొదలైన వారిపై విచారణ చేయకుండానే హైకోర్టు ఫైనల్‌గా 1996ను రద్దు పరుస్తూ ఒక ఆర్డర్ ఇవ్వడం జరిగింది. దాని మేరకు సెట్విన్ ఎమ్‌డి ఈ విధంగా ఈ ఉద్యోగులకు చిన్న చిన్న పనిష్‌మెంట్ ఇచ్చి ఉద్యోగంలోకి తీసుకోవడం జరిగింది. ఈ లోపు అక్రమాలపై సిబిసిఐడి దర్యాప్తు జరిపించడం, కోర్టులో చార్జ్ షీటు వేశారు. హియరింగ్ కూడా జరుగుతుంది. వచ్చే నెలలో వాయిదా కూడా ఉంది . మరల వీరికి శిక్ష విధించే అవకాశం లేదని సెట్విన్ కౌన్సిల్ తెలిపింది. కాని సిబిసిఐడి ఛార్జెస్ మీద ఫైండింగ్సు వస్తే మరొక చర్య తీసుకోవడానికి కుదురుతుంది. ఒక ప్రత్యేక ఇన్సిడెంటు మీద ఈ ప్రశ్న వేశారు. సమాచారం అంతా నా దగ్గర ఉంది. ఆడిట్ జరగలేదన్నారు. 1996–7 నుండి 2003 వరకు ఆడిట్ అయింది. మిగతాది చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. జాయింట్ వెంచర్స్ ఉన్నాయి. ఇవన్నీ విపరీతంగా నష్టానికి గురి అవుతున్నాయి. కొత్త బస్సుల గురించి అడిగారు. వంద బస్సులకు సంబంధించి ఫైలు సర్క్యులేషన్‌లో ముఖ్యమంత్రిగారి పరిశీలనలో ఉంది. తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎసిబి ఎస్టాబ్లిష్ చేసిన దాని మీద చర్యలు తీసుకోవడం జరిగింది. ఇంకా వివాదం కోర్టులో ఉంది. ఫైనల్ ఫైండింగ్సు వస్తే ప్రభుత్వం, ఎమ్‌డి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ నాయిని నర్సింహారెడ్డిః అధ్యక్షా, ఈ సెట్విన్ సంస్థను చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్థాపించడం జరిగింది. గౌరవనీయులైన ఇంద్రారెడ్డిగారు చొరవ తీసుకొని యువకులకు ఉద్యోగాలు కల్పించాలని అప్పుడు రిప్రజెంట్ చేసి చేశారు. ఆబస్సులు ఈ రోజు కనిపించడం లేదు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం చేశారు. దానిని కొంతమంది ఆఫీసర్లు మిస్‌యూజ్ చేసి సంస్థను సర్వనాశనం చేశారు. మంత్రిగారు చెప్పారు. ఇన్ని రోజులు సస్పెన్షన్ ఉంచడం ఎంతవరకు సముచితం? ఎంక్వైరీ చేసి ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? అప్పుడున్న ఆఫీసర్సు కుమ్మక్కై ఆ సంస్థను నాశనం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. దాదాపు నాలుగు వందలు బస్సులు తీసుకువచ్చి నిరుద్యోగ సమస్య పరిష్కారం కొరకు ప్రయత్నం చేస్తారా? సిబిసిఐడి ఎంక్వైరీ చేసి దానిని ఎట్టి పరిస్థితులలోనూ వదిలి పెట్టకుండా పనిష్‌మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తుందా?

ఉ. 9.20

శ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్): అధ్యక్షా, సెట్విన్ అంటే గతంలో నిరుద్యోగులకు చాలా ఉపయోగకంగా ఉండేది. నిరుద్యోగులు బస్సులు తీసుకొని లాభం పొందేవారు. అదే విధంగా మహిళల వృత్తి కోర్సులలో, ఎయిర్ కండిషనింగ్‌లో, మెకానిజంలో, కుట్టు మిషన్లలో సెట్విన్ ఉపయోగపడేది. హైదరాబాదులో ముఖ్యంగా పాత బస్తీ వాసులకు ఉపయోగపడాలని సెట్విన్‌ని నెలకొల్పినప్పుడు, సెట్విన్ గురించి తక్కువ నిధులున్నాయి, ఏ మాత్రం పనులు లేవు, కుర్చీలు లేవని, ఆఫీసు సరిగ్గా లేదని అంటున్నారు. ఎక్కువ బస్సులు కొత్తవి ఇచ్చే ప్రతిపాదన ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను. అలాగే మహిళలకు వృత్తికోర్సులు, నిరుద్యోగ యువతకు మేలు కల్పించే కార్యక్రమాలు ఏవి చేపడుతున్నారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

డా.కె. నగేష్: అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. సి.బి.సి.ఐ.డి ఎంక్వయిరీకి పన్నెండు సంవత్సరాలు పడుతుంది. ఈ పన్నెండు సంవత్సరాలలో ఎంతోమంది నిరుద్యోగ కుటుంబాలు నాశనం అవుతున్నాయి. కాబట్టి సత్వర చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఇంకొకటి ఏమిటంటే, ఉద్యోగులకు పి.ఆర్.సి ఇవ్వడం లేదు. మిగతా వాళ్ల లాగ వాళ్లను చూసినట్లయితే ఈ సంస్థ సరిగ్గా పనిచేసేది. ఇవి లేకుండా ఆ సంస్థను మూసివేయడం కోసమే పనిచేసినట్లు ఉంది. ఆర్.టి.సి నష్టాలలోకి తీసుకొస్తున్నారు. ఆక్యుపేషన్ రేషియో తగ్గిపోతుంది కాబట్టి ఆర్.టి.సి నష్టాలలో పడింది అంటున్నారు. మినీబస్సుల అవసరం చాలా ఉంది. మినీ బస్సులు సెట్విన్ ద్వారా సాధ్యమవుతుంది. 7 సీటర్స్ ఎక్కి చాలా మంది యాక్సిడెంట్స్ బారిన పడుతున్నారు. కాబట్టి సెట్విన్‌ని పునరుద్ధరించవలసిన అవసరం ఉంది. వంద రూట్లలో 75 రూట్స్‌ని యాక్టివేట్ చేయగలిగాము. మిగిలిన 25 రూట్స్‌ని అసలు పట్టించుకునే పరిస్థితి లేదు. ఉన్న వాటిని కూడా బినామి పేర్లతో కొంత మంది ఇన్‌ఫ్లుయెన్స్ కలిగిన వాళ్లు వాడుకుంటున్నారు. నిజమైన నిరుద్యోగులకు ఇది అందడం లేదు కాబట్టి సమగ్రంగా ఆలోచించి చర్య తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

جناب احمدپاشاہ قادری ۔ اسپیکر صاحب' سالار ملت کی نمائندگی پر ڈاکٹر چناریڈی کے دور حکومت میں سٹ ون کا قیام عمل میں لایاگیا ہے ۔ اس ادارہ کے قیام کا مقصد یہ تھا کہ تعلیم یافتہ بیروزگار نوجوانوں کو خصوصا پرانے شہر کے نوجوانوں اور خواتین کو فنی تربیت سے آراستہ کرتے ہوئے روزگار فراہم کیاجائے ۔ ابتداء میں چند سال اس کی اچھی کارکردگی رہی لیکن طویل عرصہ سے حکومت کی عدم دلچسپی ولاپرواہی کی وجہہ سے یہاں بے قاعدگیاں اور بدعنوانیوں کا سلسلہ شروع ہوچکا ہے۔ اس کی اصل وجہہ یہ ہیکہ اس کو خاطر خواہ طور پر فنڈس نہیں دیا جاتا اور اچھے عہدیداروں کو یہاں متعین نہیں کیاجاتا جس کی وجہہ سے یہاں بدعنوانیاں اور بے قاعدگیاں ہو رہی ہیں ۔ کمپیوٹرس کی خریدی ریکارڈس میں درج کردی گئی ہے لیکن عملی طور پر کمپیوٹر کوئی سنٹر پر نظر نہیں آتا ۔ Provident fund کیلئے یہاں کوئی فنڈ موجود نہیں ہے اس طرح یہاں کئی بے قاعدگیاں پائی جارہی ہیں ۔ حکومت کو چاہیئے کہ اچھے عہدیداروں کو متعین کرتے ہوئے اسکی موثر طور پر تشکیل دی جائے۔ یہ ایک اہم ادارہ ہے جس کے ذریعہ ہزاروں اور لاکھوں کی تعداد میں نوجوانوں کو روزگار فراہم ہوسکتا ہے۔ لیکن حکومت کی عدم دلچسپی و لاپرواہی کی وجہہ سے یہ دن بدن خسارہ میں جارہا ہے اور نقصان سے دوچار ہورہا ہے ۔ Building maintenance کیلئے 5 لاکھ روپیئے دیئے جاتے تھے وہ بھی نہیں دیئے جارہے ہیں ' وہ بھی کھا جارہے ہیں ۔ میں حکومت سے یہ مطالبہ کرتا ہوں کہ ان بے قاعدگیوں کی مکمل انکوائری کروائی جائے ۔

---

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఈ సంస్థలో ఈ యాక్టివిటీని మరింత పునరుద్ధరించడానికి ఇటీవలం ఫుల్ టైం యం.డిని నియమించడం జరిగింది. బస్సులకు సంబంధించి చెప్పారు. వంద కొత్త బస్సులు ఇవ్వాలనే నిర్ణయం ఉంది. ఇతర సంస్థలకు, దీనికి ఉన్న ఇబ్బందులు ఏమిటని పరిశీలన చేసి, ముఖ్యమంత్రి గారి స్థాయిలో నిర్ణయం తీసుకోవాలి. సీరియస్ గానే ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవి చేస్తున్నాను. ఈ సంస్థలలో ఉన్న ఇతర యాక్టివిటీస్ ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్నాయి, ఫుల్ టైం ఛైర్మన్ ఉన్నారు, మేనేజింగ్ డైరెక్టర్ ఉన్నారు. సంస్థ కార్యకలాపాలు ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్నాయి. అన్ని విధాలా ప్రభుత్వం ఆ సంస్థలకు సహాయం అందిస్తుంది. శిక్షలకు సంబంధించి ఒకసారి వారి మీద చర్య తీసుకొని పనిష్‌మెంట్ ఇవ్వడం జరిగింది. తదుపరి కోర్టు ఉత్తర్వుల మేరకు వారిని విధులలోకి తీసుకోవడం జరిగింది. ఛార్జెస్ ఏవైతే సి.బి.సి.ఐ.డి కోర్టులో ఉన్నాయో, ఛార్జెస్ మీద ఫైనల్ జడ్జిమెంట్ ఉంటే వారి మీద చర్యలు తీసుకోడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. పద్మారావు: సార్ మంత్రి గారి నుండి జవాబు సరిగ్గా రాలేదు. ఇందులో చాలా కుంభకోణాలు ఉన్నాయి. ముప్పై అయిదు లక్షల రూపాయలు పి.ఎఫ్ కార్యాలయానికి జమ కట్టలేదు. 23 బస్సులు ఆక్షన్‌లో వెళ్లాయి. మిగిలిన బస్సులు సెట్విన్ సంస్థలో ఉన్నాయా లేవా? మలక్‌పేట్‌లో ఒక సెంటర్ ఉంది. అందులో లక్షా యాభై వేల రూపాయల కంప్యూటర్ మెటీరియల్ ఉంది, ఆరు లక్షల రూపాయల రెంట్ క్లెయిమ్ చేస్తున్నారు. ఈ సెంటర్స్ అన్నీ ఎప్పుడో మూత పడ్డాయి. ఇప్పటికీ లక్షల రూపాయలు రెంట్స్ క్రింద కలెక్ట్ చేస్తున్నారు. దానికి మంత్రి గారు జవాబు చెప్పడం లేదు. యాభై రెండు బస్సులు అడ్రెస్ లేకుండా పోయాయి, అవి సెట్విన్ సంస్థలో ఉన్నాయా, లేవా? కుకట్‌పల్లిలో, మలక్‌పేటల్ రెండు రెండు బస్సులు నడుస్తున్నాయా, అవి మన సంస్థ తరపున నడుస్తున్నాయా లేక బినామి బస్సులు సెట్విన్ పేరు చెప్పుకొని నడుస్తున్నాయా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఇతర ఆరోపణలు సభ్యులు ఇక్కడ చేశారు. ఏదైనా ఉంటే రిటన్‌గా రాసి పంపిస్తే అన్నింటి మీద చర్యలు తీసుకునే కార్యక్రమం చేస్తాము. బస్సులు ఉన్నాయా లేవా అని అడిగారు. కొన్ని కండమ్ అయిన బస్సుల స్థానే కొత్త బస్సులు తేవాలనే ప్రతిపాదన ఉంది. ఆ ప్రతిపాదన పరిశీలనలో ఉంది. ఫైనల్ డెసిషన్ చీఫ్ మినిస్టర్ లెవల్‌లో తీసుకోవలసి ఉంది. బోగస్ బస్సులని అన్నారు. అటువంటివి ఏవైనా ఉంటే కంప్లెయింట్ ఇస్తే చర్యలు తీసుకుంటాము.

## కాంట్రాక్టు పద్ధతిపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల నియామకం

ప్రశ్న నెం. 21(5016)

డా.పి. శంకర రావు(షాద్‌నగర్) – గౌరవనీయులైన ఆర్థిక, ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. కాంట్రాక్టు పద్ధతి పై డ్రగ్ ఇన్స్‌పెక్టర్లను రిక్రూట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా,

ఆ. నియమాలను ఉల్లంఘించి రెగ్యులర్ పద్ధతి పై డ్రగ్ ఇన్స్‌పెక్టర్లను నియమించడానికి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు భారీ మొత్తాలలో అంచాలు తీసుకుంటున్న విషయం కూడా వాస్తవమేనా,

ఇ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**ఆర్థిక, ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య)**

అ. అవునండీ.

ఆ. లేదండీ.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.పి. శంకర రావు: అధ్యక్షా, రాష్ట్రంలో పర్మినెంట్ డ్రగ్ ఇన్స్‌పెక్టర్స్ ఎంత మంది ఉన్నారు, కాంట్రాక్ట్ బేసిస్ మీద ఎంత మందిని ఇప్పటివరకూ అపాయింట్ చేశారు, what are the guidelines for it? వారికి ఏమి రెమ్యూనరేషన్ ఇస్తున్నారు, డ్రగ్ ఇన్స్‌పెక్టర్స్ ఎంత మంది ఉన్నారో వారు సరిపోతారా లేదా, సరిపోకపోతే ఎపటివరకూ వీటిని భర్తీ చేస్తారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, డ్రగ్ ఇన్స్‌పెక్టర్స్ కొరత ఉన్న మాట వాస్తవం. హాతీ కమిటీ అని కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. వారు దేశంలో ఉన్నటువంటి పరిస్థితులన్నీ స్టడీ చేసి ఏమి చెప్పారంటే, one Drug Inspector for every 200 Medical Shops అలాగే డ్రగ్స్ మ్యానుఫ్యాక్చర్ చేసే 20 యూనిట్స్‌కి ఒక ఇన్స్‌పెక్టర్ ఉండాలని కొన్ని సూచనలు చేయడం జరిగింది. ఆ రకంగా కావలసి వస్తే, మన రాష్ట్రంలో సుమారు 250 పోస్టుల వరకూ అవసరం ఉంటుంది. కాని అధ్యక్షా, మన దగ్గర ఇప్పుడు యాక్చువల్‌గా సాంక్షన్డ్ పోస్టులు 55 ఉన్నాయి. దాంట్లో 25 రెగ్యులర్ పోస్టులు ఉన్నాయి, మిగతావి కాంట్రాక్ట్ బేసిస్ పోస్టులు. రెగ్యులర్ పోస్టులలో 8 వేకెన్సీలు ఏర్పడ్డాయి. వాటిని ఏ.పి.పి.ఎస్.సి ద్వారా మాత్రమే ఫిలప్ చెయ్యాలి. మొట్టమొదట ఆరు పోస్టులు ఖాళీ అవ్వగానే ఏ.పి.పి.ఎస్.సిని రిక్రూట్‌మెంట్ చేయమని కోరాము. ఏ.పి.పి.ఎస్.సి వాళ్ల ప్రొసీజర్ ప్రకారం చేస్తున్నారు. ఇటీవల రెండు పోస్టులు వేకెంట్ అయితే అవి ఫిలప్ చెయ్యండని, మొత్తం 8 పోస్టులని ఫిలప్ చెయ్యమని ప్రభుత్వం అడిగింది. వారు ఆ ప్రాసెస్‌లో ఉన్నారు.

ఉ.9.30

పోతే మిత్రులు శంకర్‌రావుగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, కంట్రాక్టు పద్ధతిలో నియమించడానికి గాను 50 పోస్టుల్ని 28-7-2004న మంజూరు చేయడం జరిగింది. అయితే, 17-10-05వ తేదీన ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్‌గా ఒక 25 పోస్టుల్ని కంట్రాక్టు పద్ధతిలో రిక్రూట్‌మెంట్ చేయమని చెప్పాము. దీనికి గాను 7-3-06వ తేదీన నోటిఫికేషన్ జారీ చేయడమయింది. Last date for receipt of applications is 27-3-06. అంటే ఇంకా నాలుగు రోజులుంది. అయితే ఇప్పటి వరకు 1360 అప్లికేషన్లు వచ్చాయి. అయితే శంకర్‌రావుగారు, మిగతా మిత్రులు వేసిన ప్రశ్నే కాకుండా, నేను కూడా డిపార్టుమెంట్ వాళ్లను ఒకటి, రెండుసార్లు అడిగాను ఎందుకు వేకన్సీలు ఫిల్ అప్ చేయడంలో డిలే చేస్తున్నారని. సార్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పోస్టులను భర్తీ చేసేందుకు ఏ అధికారి కూడా ధైర్యం చేయడం లేదు, భయపడిపోతున్నారు. నాకు మిత్రులు కొమిరెడ్డి రాములుగారు ఇప్పుడే చెపుతున్నారు- వాళ్ల బంధువు ఎవరో అడిగితే, 25 లక్షల రూ.లు ఇస్తే నేను ఇప్పిస్తానని ఎవరో చెప్పారంట. ఇలాంటి మోసపు మాటలకు యువత లొంగిపోవద్దని ఈ సభాపూర్వకంగా ప్రభుత్వ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి మోసాలకు గురికావద్దు. మీ జీవితాల్ని పాడుచేసుకోకండి. దీంట్లో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేదు.

అధ్యక్షా, సెలక్షన్ కూడా చాలా పారదర్శకంగా జరుగుతుంది. బి.ఫార్మసీలో 85 శాతం మార్కులు రావాలి. ఒకవేళ ఎమ్.ఫార్మసీ చేసినట్లయితే దానికి అదనంగా మరో 5 మార్కులు కలుపుతారు. అదే కాకుండా బి.ఫార్మసీ ఎప్పుడు పూర్తి చేశారో అప్పటి నుండి సంవత్సరానికి ఒక మార్కు చొప్పున ఇస్తారు. అయితే దీనికి లిమిట్ ఉంది. అంటే ఉదాహరణకు 8 సంవత్సరాల కిందట పూర్తి చేస్తే సంవత్సరానికి ఒక మార్కు చొప్పున 8 మార్కులు ఇవ్వాలి కాని మ్యాగ్జిమమ్ అయిదు మార్కులు మాత్రమే కలుపుతారు. అదే విధంగా ఎంత కాలం ఆ అభ్యర్థి ఉద్యోగం కోసం వేచి చూస్తున్నాడో కూడా చూసి, దానికి అయిదు మార్కులు ఈ విధంగా మొత్తం 95 మార్కులు కేటాయిస్తారు. మిగతా 5 మార్కుల్ని పర్సనాలిటీ టెస్టు మరియు ఓరల్ ఇంటర్వ్యూ టెస్టుకు కేటాయించారు. ఈ అయిదు మార్కుల్లో కూడా ఎవరూ వేలు పెట్టకుండా చూస్తున్నాను. ఏదైనా చేయగల్గితే ఈ పర్సనాల్టీ టెస్టులో చేయవచ్చునేమో. అయితే పర్సనాలిటీ కూడా ఈ ఉద్యోగానికి అవసరం కాబట్టి దానికి మార్కులివ్వడం జరుగుతోంది. దీనిని 15,20 మార్కులకు పెంచండని అడిగినా, మోసం జరగడానికి ఆస్కారం ఉంటుంది కాబట్టి అంగీకరించలేదు. అధికారులు కూడా అటువంటి రీతిలో వ్యవహరిస్తానని అనుకోవడం లేదు. I am assuring the House that the selection of thse 25 Posts will be done in a perfect and transparent manner. There need not be any doubt about it. కాబట్టి నియామకం అంతా పారదర్శకంగా జరుగుతుందని నేను గౌ.సభ్యులకు, బయట వారికి కూడా నేను మనవి చేస్తున్నాను. డబ్బు ఇస్తే మేము ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవరైనా చెప్పితే వాటిని నమ్మవద్దు. ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దు. సెలక్షన్ అయిన తరువాత everything will be computerised.

శ్రీ ఎం.ఏ.గఫూర్ (కర్నూలు ): అధ్యక్షా, మంత్రిగారు ఒక అంశం గురించి వివరంగా చెప్పారు. డబ్బులు ఎవరికీ ఇవ్వవద్దని చెప్పారు. అంతవరకు సంతోషము. అయితే మనం ఇక్కడ చెపుతాము, కాని బయట జరిగే కార్యక్రమం జరిగిపోతుంటుంది. దాంట్లోకి నేను పోవడం లేదు. నా పాయింట్ ఏమిటంటే, దేశంలోనే హైదరాబాద్ Pharmaceutical City అవబోతున్నది. హాథీ కమిటీ సిఫార్సుల మేరకు 250 డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పోస్టులుండాలని గౌ.మంత్రిగారు చెప్పారు. అయితే ఆ కమిటీ రికమండేషన్స్ తరువాత అనేక మెడికల్ షాపులు వచ్చేశాయి. మా అంచనా ప్రకారం 300,400 డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పోస్టులు అవసరం ఉంటుంది. Spurious pesticides వల్ల ఇప్పటికే అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇప్పుడు సమాజంలో లాభాపేక్షతో కల్తీ మందులు వస్తున్నాయి. డాక్టర్లను కూడా లోబరుచుకుని మార్కెటింగు చేస్తున్నారు. ప్రయోగశాలలో జంతువుల్లాగా జనాలు చనిపోతున్నారు. కాబట్టి ఇక్కడ డబ్బుకు విలువలేదు. దయచేసి మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు స్పందించండి. 250 డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను శాశ్వత ప్రాతిపదిక మీద మీరు భర్తీ చేయండి. అదొకటి. రెండవది, 25 పోస్టుల్ని కంట్రాక్టు పద్ధతిలో నియమిస్తామని మంత్రిగారు చెప్పారు. నేను నంబరు జోలికి పోవడం లేదు. ఇక్కడ సమస్య ఏమిటంటే, ఒక డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టు కావాలంటే గెజిట్‌లో నోటిఫికేషన్ జారీ చేయాలి. మీరు చెప్పే రెండు సంవత్సరాల పుణ్యా కాలం దానికే సరిపోతుంది. కాబట్టి ఎక్స్‌టెండ్ చేయాలి. తరువాత ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు క్లియర్‌గా చెప్పింది --కంట్రాక్టు ఎంప్లాయి గవర్నమెంట్ ఎంప్లాయి కాదని డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్‌కు సంబంధించి స్పెసిఫిక్‌గా చెప్పింది. కాబట్టి నేనేమి చెపుతున్నాను అంటే, మీరు కంట్రాక్టు పద్ధతిలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను రిక్రూట్ చేసుకోవద్దు. పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు అప్పజెప్పండి. ఆ విధంగా 250 పోస్టుల్ని క్వాలిఫైడ్ పోస్టులుగా మీరు క్రియేట్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతారా లేదా? కేవలం డబ్బు ఆదా కోసం కంట్రాక్టు పద్ధతిలో తీసుకుని ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టడం మంచిది కాదని తెలియచేస్తున్నాను.

డా.పి. శంకర్ రావు : అధ్యక్షా, కంట్రాక్టు పద్ధతిలో నియమించేటప్పుడు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తున్నారా లేదా? పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు వ్రాశామని మంత్రిగారు చెప్పారు. ఎప్పటిలోగా ఆ ప్రక్రియ పూర్తి చేసి, పోస్టుల్ని భర్తీ చేస్తారు?

శ్రీ కె. రోశయ్య : సార్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఉంటుంది. సర్వీస్ కమీషన్‌కు ఒకసారి 6, రెండవసారి 2 పోస్టుల భర్తీ కొరకు వ్రాశాము. They are in the process. అయితే ప్రస్తుతం అది ఏ స్టేజ్‌లో ఉందనే ఇన్‌ఫర్మేషన్ నా దగ్గర ఉండదు. They will do on their own. గఫూర్‌గారు అడిగారు 250 పోస్టులు కాదు, 300,400 కావలసి ఉంటుందని. వారి అంచనా ప్రకారం అన్నా, కావలసిన మేరకు రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ చేయండి, కంట్రాక్టు పద్ధతి వద్దని చెపుతూ, సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌ను కోట్ చేశారు. నేను కూడా ఆ జడ్జిమెంట్ చూస్తాను. అధ్యక్షా, ఈ ఒక్క డిపార్టుమెంట్‌లోనే కాదు, అనేకమైన డిపార్టుమెంట్లో కంట్రాక్టు పద్ధతిలోనే, డాక్టర్ల పోస్టులతో సహా అపాయింట్ చేస్తున్నాము. అందువల్ల సుప్రీంకోర్టు జడ్జిమెంట్ స్పిరిట్ ఏమిటి అనేది నేను తప్పకుండా చూసి, సాధ్యమైనంత త్వరలో దాని మీద ఒక నిర్ణయం తీసుకోవడానికి ఆలోచిస్తాము.

## నక్కల గండి రిజర్వాయరు నుండి ఎత్తిపోతల ద్వారా నీరు అందించుట

ప్రశ్న నెం.133(5357)

సర్వశ్రీ చాడ వెంకటరెడ్డి (ఇందుర్తి), జి. దేముడు (చింతపల్లి), పి.వెంకటరెడ్డి (మునుగోడు), షేక్ నాజర్ వలీ (విజయవాడ పశ్చిమ), ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ), పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్)– గౌ.భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) నల్గొండ జిల్లాలో శ్రీశైలం సొరంగమార్గంలో నిర్మించే నక్కలగండి రిజర్వాయరు నుండి దిండి ప్రాజక్టులోకి ప్రవహించే నీటిని ఎత్తిపోయడం ద్వారా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలలోని మూడు లక్షలకు పైగా ఎకరాలకు సాగునీటిని అందించవలసిందిగా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరిన విషయం వాస్తవమేనా?
(ఆ)అయితే, దానిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

(అ)అవునండీ
(ఆ)ఈ పథకానికి సంబంధించి సాంకేతిక సాధ్యాసాధ్యతలను పరిశీలించడమవుతున్నది.

శ్రీ పి. వెంకట రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రశ్న గతంలో వాయిదా పడి ఇప్పుడు వచ్చింది. ఇంతకు ముందు డిమాండ్స్ మీద జరిగిన చర్చ సందర్భంగా కూడా గౌ.మంత్రిగారి దృష్టికి తీసుకుని వచ్చాను. ఈ ప్రాజక్టుకు సంబంధించి సాంకేతిక సాధ్యాసాధ్యాల్ని పరిశీలించడమవుతుందని మంత్రిగారు ఇప్పుడు సమాధానంలో చెప్పారు. మా నల్గొండ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా. ముఖ్యంగా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సంబంధించి ఈ స్కీమ్ తప్ప మరొక అవకాశం లేదు. అందువల్ల దీనిని యుద్ధ ప్రాతిపదికన ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌గా తీసుకుంటే తప్ప మా సమస్య పరిష్కారం కాదు. దీని విషయమై గతంలో పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డిగారు, దేవరకొండ శాసనసభ్యులు, నేను గౌ.ముఖ్యమంత్రిగారిని , ఇరిగేషన్ మినిస్టర్‌ని రెండు మూడు పర్యాయాలు కలిసి చెప్పాము. గత సమావేశాల్లో కూడా ప్రస్తావించాము. ఇప్పటికే ఆలస్యం జరిగింది. కాబట్టి యుద్ధ ప్రాతిపదిక మీద ప్రభుత్వం ఈ స్కీమ్‌ను చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పింది వాస్తవమే. మిత్రులు సురవరం సుధాకర్‌రెడ్డి, అట్లాగే దేవరకొండ శాసనసభ్యులతోపాటు, కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు ఈ ప్రాజక్టు విషయమై ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ ఇచ్చారు.

ఉ.9.40

ఇది ప్రభుత్వం దగ్గర యాక్టివ్ పరిశీలనలో ఉంది. సర్వేకి ఆర్డరు చేశాము. సర్వే చేశాక దీని సాధ్యాసాధ్యాలను మళ్లీ వారికి వినిపిస్తాము.

శ్రీ పి. వెంకట రెడ్డి : అధ్యక్షా, దయచేసి, ఈ జీవో త్వరగా అయితే మంచిది. ఈ సంవత్సరం ఇన్‌క్లూడ్ చేయాలని మా ఉద్దేశ్యం. అందుకే టైము కోరాము. డిపిఆర్ సర్వే ఎప్పటి లోగా పూర్తి చేస్తారు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ శాసన సభ్యులు మరొకసారి అడిగే అవసరం లేకుండా త్వరలోనే సర్వేకి ఆర్డరు చేసి, సర్వే కూడా పూర్తి చేస్తాము.

## మార్క్‌ఫెడ్‌కు ప్రభుత్వ బకాయిలు

ప్రశ్న నెం.34(4999)

శ్రీ టి. వెంకట రావు (గుంటూరు 2) – గౌరవనీయులైన మార్కెటింగు శాఖ మంత్రి గారు దయచేసి, ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్క్‌ఫెడ్ కు రూ.41.08 కోట్ల మొత్తం బాకీ పడిన విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**మార్కెటింగ్ శాఖ మంత్రి ( శ్రీ బొత్సా సత్యనారాయణ) :**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ టి. వెంకట రావు : అధ్యక్షా, రాష్ట్రంలో మార్క్‌ఫెడ్ సంస్థ రైతుల కోసం చాలా పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా కనీస గిట్టుబాటు ధర కోసం మార్కెట్‌లో ప్రవేశించి మిర్చి, కంది, మొక్కజొన్న వంటి పంటలకు రైతులకు మద్దతు తెలియజేయడానికి ఇప్పటికే ఆ పంటలను కొనడం జరుగుతోంది. ఇటీవల ఒక వార్తా పత్రిక ప్రచురించిన కథనాన్ని ఉటంకించాను. మార్క్‌ఫెడ్‌లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి దాదాపు రూ.41 కోట్లు బకాయిలు ఉన్నాయని ఒక పత్రిక ప్రముఖంగా ప్రచురించింది. రైతులకు ఎన్నో విధాలుగా మేలు చేస్తూ గిట్టుబాటు ధర కల్పిస్తూ ఉన్న ఈ మార్క్‌ఫెడ్ సంస్థకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావలసిన బకాయిలు రాకపోతే ఇబ్బందులు ఉన్నాయి. ఇఫ్కో సంస్థ నుంచి రైతులకు మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువులను సరఫరా చేయడానికి రంగం సిద్ధం చేసింది. ఇటువంటి సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో అన్ని జవసత్వాలు కూడగట్టుకుని రైతులకు ఉపయోగపడే సంస్థగా ఎదగడానికి అవకాశాలు ఉన్నాయని, కాబట్టి ఆ జవసత్వాలు పూర్తిగా ఏర్పాటు చేసి, ఆర్థికంగా ఆ సంస్థ ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తే బాగుంటుందని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ : గౌరవ సభ్యులు చెప్పినట్లు వ్యవసాయదారుల పంటలకు గిట్టుబాటు ధర గాని, మినిమం సపోర్టు ప్రైస్ గాని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన దానిని వారికి ఇస్తూ ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా మార్క్‌ఫెడ్ ద్వారా మినిమం సపోర్టు ప్రైస్ ఇప్పించే దానికి ప్రయత్నం చేస్తున్నది. అయితే, గౌరవ సభ్యులు చెప్పినట్లు, పత్రికలలో వచ్చిన వార్త ప్రకారం మార్క్‌ఫెడ్‌కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బకాయిలు ఉన్నాయని చెప్పారు. వాస్తవంగా రాష్ట్ర ప్రభుత్వం అయితే మార్క్‌ఫెడ్‌కు ఏ విధమైన బకాయిలు ప్రస్తుతానికి లేవు. మార్క్‌ఫెడ్ సంస్థ అభివృద్ధి ని దృష్టిలో పెట్టుకుని గత సంవత్సరం ఆగస్టులో రూ.41 కోట్ల 43 లక్షలు ఇప్పటికే రిలీజు చేయడం జరిగింది. అదే కాకుండా వివిధ సంస్థల నుంచి తీసుకున్న రూ.9 కోట్ల 79 లక్షలు వడ్డీ మాఫీ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు అంటున్నారు, కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ సంవత్సరం ప్రారంభంలో రూ.12 కోట్ల 55 లక్షలు వారి నుంచి మనకు రావలసి ఉండగా ఈ సంవత్సరం కూడా మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా క్లెయిమ్ చేసింది రూ.14 కోట్లు. ఈ రెండిటి మింజువలె రూ.17.40 కోట్లు ఇప్పటికే మంజూరు చేయడం జరిగింది. అసలు ఈ మార్క్‌ఫెడ్ మీద చేస్తున్న క్లెయిమ్సుకు గత ప్రభుత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. మార్క్‌ఫెడ్‌కు జరిగిన ఇంటర్‌వెన్షన్ స్కీములో ప్రభుత్వం నుంచి రావలసిన డబ్బు ఉంటే, కమిటీ సిఫారసు చేసిన దానిని ప్రభుత్వం చెల్లింపులు చేస్తుంది.

ఆ ప్రకారం రూ.41 కోట్లు ఇచ్చినా లేదా రూ. 9 కోట్లు మాఫీ చేసినా వారి సిఫారసుల మేరకే చేశాము. ఇంకా రూ.19 కోట్ల 50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని కమిటీ రికమెండ్ చేసింది. అది కూడా త్వరలో రిలీజు చేయడానికి ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ టి. వెంకట రావు : మార్క్‌ఫెడ్ కు రావలసిన బకాయిలు చెల్లించడం జరిగిందన్నారు. చాలా గొప్ప విషయం. న్యూస్ పేపరులో వచ్చిన సమాచారం ప్రకారం నేను ప్రశ్న అడగటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి, గౌరవ మినిస్టరు గారి నాయకత్వంలో బకాయిలు ఇవ్వడమే కాకుండా వారికి రావలసిన మినిమం సపోర్టు ప్రైస్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటా కూడా త్వరగా వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని, రావలసిన నిధులను ఇప్పించి, రాబోయే కాలంలో సంక్షోభంలో మార్క్‌ఫెడ్ రంగ ప్రవేశం చేసి, రైతులకు గిట్టుబాటు ధరను రిలీజ్ చేయించి, కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలను త్వరగా ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ : గౌరవ సభ్యులు చేసిన సూచన తప్పకుండా స్వీకరించి, తగు చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER : Question No.17(4844) has been postponed at the request of the Member.

## రాజీవ్ అభ్యుదయ పథకం

**ప్రశ్న నెం. 72(5145)**

సర్వశ్రీ / శ్రీమతి ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు), ఆదాల ప్రభాకర రెడ్డి (సర్వేపల్లి), కె. విష్ణువర్ధన్ రెడ్డి (అల్లూరు), మాగుంట పార్వతమ్మ (కావలి), ఆనం రామనారాయణ రెడ్డి (రాపూరు), ఎం. చంద్రశేఖర రెడ్డి (ఉదయగిరి) – గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా ఉపాధికల్పన, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. రాజీవ్ అభ్యుదయ యోజన పథకాన్ని రాష్ట్రంలోని బి.సి.ల అభివృద్ధి కోసం ప్రారంభించిన విషయం వాస్తవమేనా ;
ఆ. అయితే, ప్రభుత్వం ఈ విషయంలో ఇప్పటి వరకూ తీసుకున్న చర్య లేమిటి?
ఇ. సదరు పథకం కింద నెల్లూరు జిల్లాకు మంజూరు చేయబోయే నిధుల మొత్తం ఎంత?

**గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, ఉపాధికల్పన, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ డి. శ్రీనివాస్) :**

అ. అవునండీ.
ఆ. ''రాజీవ్ అభ్యుదయ యోజన'' (రే) పథకాన్ని పట్టణ ప్రాంతాలలో హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ద్వారా, గ్రామీణ ప్రాంతాలలో సొసైటి ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (ఎస్ఇఆర్‌పి) ద్వారా అమలు పరచడం కోసం, 2005–2006 ఆర్థిక సంవత్సరానికి రూ.35.00 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. సవివరమైన మార్గదర్శిక సూత్రాలను రూపొందించడమయింది. లబ్ధిదారుల గుర్తింపు శిబిరాలను నిర్వహించడమవుతున్నది.

ఇ. 2005–2006 సంవత్సరానికి ఈ పథకం కింద నెల్లూరు జిల్లాకు కేటాయింపు ఈ క్రింది విధంగా ఉంది :

ఎ. <u>పట్టణ అంశం</u>

| | |
|---|---|
| ప్రభుత్వ కాలిక రుణం | రూ.14.30 లక్షలు |
| బ్యాంకు ఆర్థిక సహాయం | రూ.50.05 లక్షలు |
| | --------------- |
| మొత్తం | రూ.64.35 లక్షలు |
| | --------------- |

బి. <u>గ్రామీణ అంశం</u>

| | |
|---|---|
| కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ | రూ.381.00 లక్షలు |
| బ్యాంక్ లింకేజెస్ | రూ.1340.00 లక్షలు |
| | ---------------- |
| మొత్తం | రూ.1721.00 లక్షలు |
| | ---------------- |

ఈ విధంగా ఖర్చు చేయడం జరిగింది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా మినిస్టరు గారిని అడిగేది, ఈ పథకం ద్వారా నెల్లూరు జిల్లా వారికి ఎంత కేటాయింపు, లబ్ధి పొందే అవకాశం ఉందో తెలియజేయండి. ఈ పథకం కింద ఇప్పటి వరకు రూపొందించిన మార్గదర్శక సూత్రాలను తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. ఈ పథకం అమలుకు ఆ టార్గెట్స్ కంప్లీట్ చేయడానికి ఎంత కాలం పడుతుందని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : ఈ పథకం ఈ సంవత్సరం మధ్యలో ముఖ్యమంత్రి గారు అనౌన్సు చేయడం జరిగింది. ఇప్పుడిప్పుడే పికప్ అయింది. ఇంప్లిమెంటేషను కూడా ఇటీవలే మొదలు పెట్టడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో చాలా చురుగ్గా పెరిగే అవకాశం ఉంది. నెట్‌వర్కు బ్రహ్మాండంగా ఉంది. అర్బన్ ఏరియాలలో ఇటీవల పికప్ అయింది. 2006–07 నుంచి చాలా చురుగ్గా జరుగుతాయి. అదే రకంగా నెల్లూరు జిల్లాలో టూల్‌కిట్స్ కు సంబంధించి ఫిజికల్ టార్గెట్ అర్బన్ ఏరియాలో 287 ; టర్మ్ లోను రూ.6.21 లక్షలు; బ్యాంకు లోను రూ.23.71 లక్షలు. అదే విధంగా వర్కింగ్ క్యాపిటల్ అసిస్టెన్స్ ఫిజికల్ టార్గెట్ 309. టర్మ్‌లోన్ రూ. 8.09 లక్షలు, రూ.28.32 లక్షలు ఫైనాన్స్ అసిస్టెన్స్ నెల్లూరుకు ఈ రకమైన అసిస్టెన్సు ఇవ్వడం జరుగుతోంది.

ఉ. 9 . 50

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, బలహీనవర్గాల అవసరాలను గుర్తించి వారి అభ్యుదయం కోసం నిత్యం పరిశ్రమించే ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో ప్రజానీకానికి పునరంకిత సభలో ఈ ఉపాధి అవకాశాలకు పురుడు పోసుకోవడం జరిగింది . అప్పటి నుండి సంబంధిత మంత్రిత్వశాఖ పథకాలకు మంచి రూపం ఇచ్చారు . దానికి ప్రభుత్వాన్ని అభినందించుతూ, రు . 35 కోట్లు వెనుకబడిన వర్గాల అభ్యుదయం కొరకు ఆ శాఖవారు ఉపాధి, ఆహారం పథకం కలుపుకుని ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి చాలా తక్కువగా ఉంది . దీనిని సబ్సిడీ క్రింద మార్చే అవకాశం ఉందా ? విశ్వబ్రాహ్మలు, కంసాలి వారు మొదలైన చేతివృత్తుల చేసుకుని జీవనం సాగించే వారు ఏ రోజుకు ఆ రోజు కూలితో బ్రతుకుతున్నారు . అటువంటివారిని దృష్టిలో పెట్టుకుని ఇటువంటి వెనుకబడిన తరగతుల వారికి సబ్సిడీ క్రింద ఇస్తే

ప్రభుత్వం పెట్టేది చాలా తక్కువగా ఉంది కాబట్టి సుమారు 10 శాతం భాగం ఉందని అనుకుంటున్నాను . దానిని సబ్సిడీ క్రింద మారిస్తే వారికి బాగుంటుంది . పెట్టుబడి పెట్టలేని పరిస్థితిలో వారున్నారు . లబ్ధిదారులకు అవకాశం కలిగించినట్లు అవుతుంది . అటువంటి అవకాశం ఉందా అని మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ డి . శ్రీనివాస్ : అధ్యక్షా, రానున్న సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలకు రు 40 కోట్లు అర్బన్ ఏరియాలకు రు . 10 కోట్లు ప్రభుత్వం ద్వారా ఎలొకేట్ చేయడం జరిగింది . అదే రకంగా ఇది కేవలం 20 శాతం మార్జిన్‌మనీ అన భావనతో బ్యాంకు లింకేజ్ ద్వారా అర్బన్ ఏరియాలలో రు 100 కోట్లు బ్యాంకు లింకేజ్ ఇవ్వడమే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో వూహించిన దానికంటే ఎక్కువ లబ్ధిదారులకు సహాయం చేయడం జరుగుతుంది . అది సబ్సిడీ మాట అన్నారు . ఈ రోజు మార్జిన్‌మనీ ఇస్తున్నాము . అదే కాకుండా సబ్సిడీ గురించి ఇప్పుడే నిర్ణయం కమిట్ చేయలేను గానీ పరిశీలించడం జరుగుతుంది .

MR. SPEAKER : Question No.174(5322) has been postponed at the request of the Member.

## స్తంభాలకు విద్యుత్తు మీటర్లను అమర్చుట

ప్రశ్న నెం.74(4654)

Notice given by Sri Malreddy Ranga Reddy (Malakpet)- Will the Minister for Information & Public Relations & Energy and Coal be pleased to state:

a) Whether it is a fact that the Government is contemplating to fix electricity meters on pole itself to overcome the electricity pilferage;
b) Whether it is a fact that the system is being implemented whereever there are no objections; and
c) If so, the reasons there for?

**MINISTER FOR INFORMATION & PUBLIC RELATIONS (SRI MOHD. SHABBIR ALI):**

a) Yes, sir.
b & c) The system is being implemented in Hyderabad City in a phased manner without causing any inconvenience to the consumers. The system is being extended to other cities.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, విద్యుత్‌చౌర్యాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటున్న దాంట్లో ఏ మాత్రం ఇబ్బంది లేదు . కాని ఈ విద్యుత్‌చౌర్యం పేరుతో వినియోగదారులను ఇబ్బందిపెట్టే కార్యక్రమం సరికాదు . ఇది కేవలం హైదరాబాద్‌లోనే చేపడుతున్నారా ? రాష్ట్రం అంతా చేపడుతున్నారా ? ఇప్పటివరకు ఎన్ని జిల్లాల్లో చేపట్టారు . అక్కడక్కడ ఇప్పటివరకు పోల్స్ మీద మీటర్లు మార్చారు . ఈ గృహ అవసర విద్యుత్ వినియోగదారులే కాకుండా అధికంగా వచ్చే వాణిజ్య అవసరాల విద్యుత్ వినియోగంపై పట్టించుకోకుండా దీనిపై పట్టుకోవడం కాదు . మీటర్ల వలన వినియోగదారులకు ప్రధానమైన అనుమానం ఉంది . జీరో బల్బ్ వేసినా రీడింగ్ చూపిస్తుంది అనే కంప్లయింట్ ఈ మీటర్లు పెట్టిన ప్రాంతాలలో విపరీతంగా వస్తున్నది . దీనిని అరికట్టడానికి ఏమిచర్యలు తీసుకుంటున్నారు . దీనికి ప్రజల నుండి ఫిర్యాదులు ఏమయినా వచ్చాయా ? దీనిమీద ఇప్పటివరకు ఏమన్నా చర్యలు తీసుకున్నారా ? జంటనగరాలలో రాత్రివేళల్లో అయితే వెలిగే భారీ హోర్డింగులు బస్‌స్టాప్‌లలో ఇతర ముఖ్యమైన ప్రాంతాలలో గమనించితే వాటిని

పట్టుకోకుండా ఇంత పెద్దఎత్తున గృహ అవసరాలకు వినియోగించే విద్యుత్‌మీద దృష్టి సారించారు. దానికి కారణం ఏమిటి అనేది మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ మహమ్మద ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, 15 శాతం కంటే ఎక్కువ లాస్ ఉన్నచోట బయట మీటర్లు పెట్టడం జరుగుతున్నది. హైదరాబాద్ సిటీ విషయానికి వస్తే కమర్షియల్ లాసెస్ 24 .52 శాతం ఉంది. హైదరాబాద్‌లో మూడు సర్కిల్స్ ఉన్నాయి. నార్త్‌లో చూస్తే 11 . 11 శాతం, సౌత్ లో 49 .18 శాతం అంటే దాదాపు 50 శాతం ఉంది. సెంట్రల్లో 19 . 83 శాతం లాసెస్ జనవరి 2002 లో ఈ ఫిగర్స్ ఉన్నాయి. దానివలన హైదరాబాద్‌లో ఉన్న ప్రాంతాలలో 60 శాతం మంగళ్‌హాట్ 66 శాతం, హుస్సేని ఆలం 46 శాతం, అత్తాపూర్ 49, దత్తాత్రేయనగర్ 58, మొగల్‌పురా, 57, , మీరాలంమండి 58, చార్మినార్ 51, కార్వాన్ 52 శాతంగా కమర్షియల్ లాసెస్ వున్నాయి. అందువలన ఈ మీటర్లు పెట్టడం జరిగింది. గౌరవసభ్యులకు తెలియజేసేది ఏమిటంటే 2003 పాలసీ, ఎలక్ట్రిసిటీ సెక్షన్ 18 ప్రకారం మీటరు, ఇండ్లకు సూర్యోదయం నుండి సూర్యాస్థమయం లోపల ఏర్పాటుచేయాలి. ఆ విధంగా మీటర్లు పెట్టడం జరిగింది. హైదరాబాద్ చుట్టు ఉన్న జిల్లాల్లో 50 శాతం లాస్ ఎక్కడా లేదు. ఇబ్బంది ఉన్నచోట ఈ సిస్టం పెడుతున్నాము. ఈ ఒక్క డివిజన్లోనే కాకుండా చాలాచోట్ల హైదరాబాద్‌తో పాటు పెట్టబోతున్నాము. హోర్డింగ్స్ మీద రెవిన్యూ బాగానే ఉంది. దానికి సెపరేట్ మీటర్ ఉంది. గౌరవసభ్యులు చెప్పినట్లు దానిని కూడా ఎగ్జామిన్ చేయించి తక్షణమే చర్య తీసుకుంటాము.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, మేము ఇందులో ఏ మాత్రం అబ్జక్షన్ లేదు.. కానీ వినియోగదారులకు కనీసం ఇక్కడ చెప్పినట్లు వారితో మాట్లాడకుండా ఇంట్లోకి వెళ్లి ఆదరాబాదరాగా బిగించడం మంచిది కాదు. వారు ముందుగా ఫలానా రోజు బిగిస్తున్నాము, దానికి సహకరించాలని చెప్పాలిగానీ, వారికి చెప్పకుండా అక్కడ మీటర్లు పెట్టడం ఇబ్బంది కలుగుతున్నది. దానిపై మంత్రిగారు ఇబ్బంది పడకుండా చెప్పి మీటర్లు బిగించే కార్యక్రమం ఏర్పాటుచేస్తే మాకు ఏ మాత్రం అభ్యంతరం లేదు. కానీ మీటర్లు పెట్టేప్పుడు తప్పకుండా వినియోగదారులకు చెప్పి పెట్టాలని మీ ద్వారా అడుగుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, it is an illegal Act. It is not according to the rules and regulations. If there is pilferage then the Government should call for the clarifications by duly issuing notification.

MR. SPEAKER: You are aware that after 9.30 a.m., it is only single supplementary. You can use some other opportunity to raise this matter.

SRI AKBARUDDIN OWAISI: In a question, which I have raised, the Hon'ble Finance Minister had stated in this august House that no meters will be fixed. According to the rules, it has to get the approval of the Parliament.

MR. SPEAKER: Owaisi saheb, since you are not going on record, it does not serve any purpose.

ఉ 10.00

## దేవాలయ భూములు అన్యాక్రాంతం

ప్రశ్న నెం.82(5335)

సర్వశ్రీ డి.నరేంద్ర కుమార్ (పొన్నూరు), ఎన్.అమరనాథ రెడ్డి (పుంగనూరు), ఎ.ఎస్.మనోహర్ (చిత్తూరు) – గౌరవనీయులైన పంచాయతీరాజ్, దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) దేవాలయాలకు చెందిన ఆస్తులు, భూములు, అన్యాక్రాంతం చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ?

ఆ) సరైన పర్యవేక్షణ లేనందున తమిళనాడులోని కాంచీపురం వద్ద వున్న గుంటూరు జిల్లాలోని అమరావతి దేవాలయానికి చెందిన భూములు అన్యాక్రాంతం అవుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా, అయితే దానిని నివారించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి ?

ఇ) ఉత్తరాంచల్‌లోని రు.70 కోట్ల విలువైన టి.టి.డి. ఆస్తులకు సంబంధించి టి.టి.డి. బోర్డు సభ్యుడు ప్రైవేటు పార్టీతో అవగాహనకు వచ్చిన విషయం కూడా వాస్తవమేనా ?

ఈ ) అయితే, అన్యాక్రాంతం కావడానికి బాధ్యులైన వ్యక్తులపై ఏదైనా చర్య తీసుకోవడమైందా ?

**పంచాయతరాజ్, దేవాదాయ శాఖా మంత్రి ( శ్రీ జె.సి.దివాకర రెడ్డి )ః**

అ) అవునండి

ఆ) లేదండీ

ఇ) లేదండి

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఏవైనా దేవాదాయ ఆస్తులు చట్టవిరుద్ధంగా అన్యాక్రాంతమయినట్లుగా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినపుడు, అట్టి అన్యాక్రాంతాన్ని రద్దు చేయడానికి, ఆక్రమణలను తొలగించడానికి అవసరమైన చర్యను చట్ట ప్రకారం తీసుకోవడమవుతున్నది.

శ్రీ ఎన్.అమరనాథ రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానాన్ని ఒకసారి గమనించవలసిందిగా కోరుతున్నాను. “ *దేవాలయాలకు చెందిన ఆస్తులు, భూములు, అన్యాక్రాంతం చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ?* ” అంటే “ *అవునండీ* ” అన్నారు. “ *అయితే, అన్యాక్రాంతం కావడానికి బాధ్యులైన వ్యక్తులపై ఏదైనా చర్య తీసుకోవడమైందా ?* ” అంటే, “ *ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని* ” అంటున్నారు. మరి ఈ సమాధానం ఏ విధంగా ఇచ్చారో నాకైతే అర్థం కావడం లేదు. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలోనే ఈ ప్రభుత్వానికి వుండే చిత్తశుద్ధి అర్థమవుతోంది.

ఏది ఏమైనా అమరావతిలో వుండే దేవాలయాలకు సంబంధించి, రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు అనే జమీందారు గారు ఒక చౌల్ట్రీ కొరకై విలువైన 100 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది. అది తమిళనాడు ప్రభుత్వం స్వాధీనంలో వుంది. ఇక్కడ నుంచి ఇ.ఒ. స్థాయిలో వుండే అధికారిని అక్కడకు పంపించడం జరిగింది. అది వారి దృష్టికి రాకపోయినట్లయితే, దానిని పునఃపరిశీలించాలని తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

అదే కాకుండా తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి, ఉత్తరాంచల్‌లోని హృషీకేస్‌లో దాదాపుగా 18 ఎకరాల ప్రభుత్వ భూమి వుంది. దాని విలువ సుమారు రు.70 కోట్లని అంచనా. అందులో మామిడి తోటలు, కొన్ని భవన సముదాయాలు కూడా వున్నాయి. గతంలో అక్కడ నుంచి తిరుమల తిరుపతి దేవస్థానానికి ఆదాయం రాకపోతే, దానిని విక్రయించాలని నిర్ణయం కూడా తీసుకోవడం జరిగింది. అందుకు సంబంధించి, విక్రయ ప్రకటన కూడా చేసారు. అయితే తిరుమల తిరుపతి దేవస్థానంలో వుండే నవనీశ్వర రెడ్డి అనే సభ్యుడు 215 గదులతో ఒక భవన సముదాయాన్ని నిర్మించాలని ఒక ఒప్పందం కుదుర్చుకున్నారని పత్రికలలో కూడా మేము చదవడం జరిగింది. ఇందుకు సంబంధించి హిమాలయన్ సంపద సంరక్షణ సొసైటీ అనే ఒక ప్రైవేటు సంస్థతో ఒక ఒప్పందం కుదుర్చుకున్న విషయం వాస్తమేనా ?

దాని ప్రకారం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో చర్చించిన తరువాత జె.ఇ.ఒ. గా వుండే ముక్తేశ్వర రావు అనే వ్యక్తి అక్కడకు వెళ్లి ఒక నివేదికను అందజేయడం జరిగింది. అయితే ఆ నివేదికలో ఆయన ఏమి పేర్కొన్నారో చెప్పాలని మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను. అయితే ఆ జె.ఇ.ఒ. గారు ఇచ్చిన నివేదికను ప్రక్కన పెట్టి ఇ.ఒ. శర్మ గారిని రెండవసారి పంపించడం జరిగింది. ఎందుకు శర్మ గారిని రెండోసారి పంపించారో చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

తిరుమల తిరుపతి దేవస్థానానికి కొత్త బోర్డు వచ్చిన తరువాత దాదాపు ఈ 20 నెలల్లో 43 మందికి అతిథి గృహాల నిర్మాణానికి పర్మిషన్ ఇచ్చారు. మరి ఆ 43 మందికీ ఏ విధంగా పర్మిషన్ ఇచ్చారో చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా తిరుమల కొండ మీద వున్న ఫారెస్ట్‌ను కొట్టేసి పర్మిషన్ ఇచ్చే పరిస్థితి వుంది. మొట్టమొదటగా రు.10 లక్షలు కడితే పర్మిషన్ ఇస్తారని చెప్పడం జరిగింది. మొదట్లో 7 మందికి పర్మిషన్ ఇచ్చారు. మొదట్లో తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన సభ్యులకని అన్నారు. ఆ తరువాత రు.30 లక్షలని అన్నారు. ఆ విధంగా 25 మంది వచ్చారు. ఆ తరువాత రు.1.00 కోటి అని బోర్డు నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఇప్పుడేమో రు.1.5 కోట్లు ఇస్తే పర్మిషన్ ఇస్తామని చెప్పిన పరిస్థితి వుంది. ఏ విధంగా ప్రైవేటు వ్యక్తులకు పర్మిషన్ ఇస్తున్నారు ? ఈ విధంగా చేస్తూ, ఏ విధంగా తిరుమలలోవుండే పర్యావరణాన్ని కాపాడతారని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

తిరుమలలో ఎవరెవరికి స్థలాలను కేటాయించారు, ఏ ప్రాతిపదిక మీద కేటాయించారు, అందుకు మీరు పాటించిన ప్రమాణాలు ఏమిటి ? భారీగా డబ్బు ఇచ్చినట్లయితే మీరు పర్మిషన్ ఇచ్చే అవకాశం వుందా ? కొండపైన గోగర్భం డ్యామ్ వుంది. దాని ప్రక్కన గోగర్భం తపోవనం వుంది. అది ఫారెస్ట్ ఏరియా. దానిని 7 మఠాలకు ఇచ్చారు. వారు రాత్రిపూట పూజలు చేసి ఫౌండేషన్ స్టార్ట్ చేసారు. తిరుమల చుట్టుప్రక్కల గల పాత మఠాలు ఏవైతే వున్నాయో, వారిని బయటకు పంపించేసారు. మరి తిరుమల కొండతో ఏ విధంగానూ సంబంధం లేని వారికి కొండపై స్థలాలను ఏ విధంగా ఇచ్చారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. తిరుమల కొండపై రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునే పరిస్థితులలో ఈ ప్రభుత్వం వుందా అనే విషయాన్ని కూడా మంత్రిగారు స్పష్టం చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ జె.సి.దివాకర రెడ్డి : అధ్యక్షా, వారు వేసిన ప్రశ్నకు నేనిచ్చిన సమాధానాన్ని మరొకసారి చూడాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. మొదటి ప్రశ్నకు – *" దేవాలయాలకు చెందిన ఆస్తులు, భూములు, అన్యాక్రాంతం చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? "* అంటే *" లేదని "* చెప్పాను. మళ్లీ మరొకసారి చెబుతున్నాను. దేవాలయాలకు చెందిన భూములను, ఆస్తులను మేము అన్యాక్రాంతం చేయడం లేదు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత, ...........

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

I will give you all the details. I have no objection even for half-an-hour or one hour discussion on the subject. నేను ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే, గత ప్రభుత్వం 951 ఎకరాల 45 సెంట్ల భూమిని అన్యాక్రాంతం చేయడం జరిగింది. సర్, వాళ్లే అమ్మేసారు. మేము వచ్చిన తరువాత కేవలం 2 ఎకరాల 70 సెంట్ల భూమి మాత్రమే అన్యాక్రాంతమవడం జరిగింది. అంతకంటే ఎక్కువ జరగలేదు. ఆనాడు కమీషనర్ తీసుకున్న చర్య సరియైంది కాదని మేము ఆయనపై చర్య తీసుకోవడం కూడా జరిగింది.

ఈ ప్రభుత్వానికి భూములను అమ్మాలనే ఆలోచనే లేదు. అందుకనే లేదని జవాబు చెప్పాను. గౌరవ సభ్యులు చాలా ప్రశ్నలు వేసారు. మొట్టమొదటి ప్రశ్నకు సమాధానం, తమిళనాడులో 471 ఎకరాల 76 సెంట్ల భూమి వుంది. సదావర్తివారి చౌల్ట్రీ అమరావతిలో వుంది. తాలంబూర్ అనే గ్రామం మద్రాసు పట్టణానికి 15, 20 కిలోమీటర్ల దూరంలో వుంది, అది మహాబలిపురం రోడ్డులో వుంది. అందులో 135 ఎకరాల 80 సెంట్లు వెట్ ల్యాండ్ వుంది. 385.96 ఎకరాల డ్రై ల్యాండ్ వుంది. అక్కడ ఇప్పటికే 150 ఎకరాల వరకూ తమిళనాడు గవర్నమెంట్ పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇదీ ఈనాడు వున్న పరిస్థితి.

మేము అధికారంలోకి వచ్చిన తరువాత, మా దృష్టికి ఇది వచ్చిన తరువాత, ఒక అధికారిని అక్కడకు పంపించి, అక్కడ వున్న విషయాలను అన్నిటినీ సమగ్రంగా విచారింపజేసి, రైత్వారీ పట్టాలు కావాలని కాంచీపురం కలెక్టర్ గారిని అడగడం జరిగింది. ఇదంతా ప్రాసెస్‌లో వుంది. రేపు 2, 3 తారీఖులలో మా కమీషనర్‌గారు, కలెక్టర్ గారు, అక్కడకు వెళ్లి, ల్యాండ్‌ను వెరిఫై చేసి, ఫిజికల్‌గా పొసెషన్ లోకి తీసుకునేందుకు అన్ని ఏర్పాట్లనూ ప్రభుత్వం చేస్తోంది.

ఇక రెండో విషయం, హృషీకేస్‌లో వున్న వ్యవహారం గురించి చెప్పారు. అక్కడ 14 ఎకరాల 68 సెంట్ల ల్యాండ్ వుంది తప్ప, వారు చెప్పినట్లుగా 18 ఎకరాలు కాదు. సత్యానంద స్వామి అనే ఆయన 11 ఎకరాల 50 సెంట్లను గిఫ్ట్‌గా ఇచ్చారు. గాజిరాజు వెంకట సుబ్బారావు అనే ఆయన 3 ఎకరాల 23 సెంట్ల భూమిని ఇవ్వడం జరిగింది. దానిపైన పట్టాదారు పాస్‌పుస్తకాలను ఇచ్చే విషయంలో, అది గాజిరాజు వెంకట సుబ్బారావు గారి ల్యాండేనా అనే సందిగ్ధావస్థ వుంది. అక్కడ వున్న కలెక్టర్‌కు అప్లయ్ చేసుకున్నాము. మా భూమిగా డిక్లేర్ చేయమని అడగడం జరిగింది. అక్కడ కొన్ని మామిడి చెట్లు వున్న మాట వాస్తవం.

ఈవాళ కేవలం రు.5.74 లక్షలు మాత్రమే అక్కడ వస్తోంది. అక్కడ మాకు ఒక గెస్ట్ హౌజ్ వుంది, 2 టెంపుల్స్ వున్నాయి. పూజా కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి. ఒక మెంబర్ అక్కడకు వెళ్లిన మాట మాత్రం వాస్తవం. అక్కడ వున్న విషయాలను పరిశీలించడానికి వారు వెళ్లడం జరిగింది. వారు చెప్పిన ప్రపోజల్‌కు టి.టి.డి. బోర్డు ఒప్పుకోలేదు. ఇది ఇంటాక్ట్‌గా మన చేతులలోనే, అంటే టి.టి.డి. బోర్డు చేతులలోనే వుంది.

అట్లాగే వారు తిరుమల కొండ మీద జరుగుతున్న కార్యక్రమాలను గురించి కూడా చెప్పారు. ప్రైవేటు వ్యక్తులకు ఎవరికీ అక్కడ స్థలాలను ఎలాట్ చేసే ఆలోచన లేదు. ఒకరిద్దరు గెస్ట్‌హౌజ్‌లు కడతామంటే వారికి స్థలాలను ఇవ్వడం జరిగింది తప్ప ఇంకెవరికీ ఇవ్వలేదు. ఈ మధ్య కాలంలో కొన్ని మతాల వారు, వారి వారి మతాలను స్థాపించుకోడానికి టి.టి.డి. వారికి అప్లయ్ చేసుకోవడం జరిగింది. టి.టి.డి. వారు పర్మిషన్ ఇచ్చారు, రిజల్యూషన్ పాస్ చేసారని అన్నారు. పాతవి వుంచాలి, కొత్తవి నిర్మాణం చేయకూడదు అనే విషయంలో ప్రభుత్వం ఆలోచన చాలా స్పష్టంగా వుందనేది తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.
ఉ.10.10

వారి వద్ద ఏమైనా పూర్తి వివరాలు ఉంటే మరొక ప్రశ్న రూపంలో వస్తే నాకు చెప్పడానికి ఏ అబ్జక్షన్ లేదు. నేను జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ ఎన్. అమర్‌నాథ్ రెడ్డిః మంత్రిగారు చెప్పారు కానీ, ముక్తేశ్వరరావుగారిచ్చిన నివేదిక చెప్పలేదు. రెండవసారి ఇ.వో, శర్మగారిని పంపించారు. ముక్తేశ్వరరావు ఏమి చెప్పారో సభ ముందు పెట్టమనండి. మఠానికి సంబంధించి మా దృష్టికి రాలేదని అన్నారు. వారంతా పూర్తిగా ఆక్రమించుకొని పూజలు చేసుకొని కన్‌స్ట్రక్షన్ చేసే పరిస్థితికి వచ్చారు. ఆ మఠాలు ఎక్కడెక్కడ ఉన్నాయి? ఉంటే అడవులు కొట్టేస్తారనే దాని మీద చెప్పాము. ఇది ముఖ్యమైన విషయం. ప్రపంచంలో పేరెన్నిక గన్న దేవస్థానం. అక్కడున్న పర్యావరణం దెబ్బతింటుంది. ఇవన్నీ ఏ విధంగా ఇచ్చారు? వీరు చెప్పారు. 43 మందికి ఈ20 నెలల కాలంలో ఇచ్చారు. అది కూడా టి.టి.డి., బోర్డ్ ఛైర్మన్‌కి ఉంది, ఛైర్మన్ కొడుకుకు ఇచ్చారని తెలుస్తుంది. కొంత మంది బోర్డ్‌లో ఉండే సభ్యులు తీసుకుని బయటి వ్యక్తులకు అలాట్ చేస్తున్నారు. పూర్తిగా రియల్ ఎస్టేట్ వ్యాపారం బయట చేస్తున్నారు. ఆ విధంగా టి.టి.డిని అడ్డం పెట్టుకొని చేసే పరిస్థితి ఉంది.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః ఏ పరిస్థితిలో కూడా ఈ ప్రభుత్వం అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి అనుమతించదు. గెస్ట్‌హౌజ్ కట్టడం, దాతలు నిర్మించడం అనేది కొత్త సాంప్రదాయం కాదు. గతం నుండి ఉంది. అందుకుగాను ఇవ్వాలా వద్దా అనే పూర్తి సంపూర్ణమైన హక్కు టి.టి.డి, దేవస్థానానికి ఉంది. మఠాల విషయంలో, ప్రభుత్వ అభిప్రాయం, సభ్యులు చెప్పిన దానికి బేదాభిప్రాయం లేదు. మేము కూడా విన్నాము, మాకు ఆ సమాచారం అఫీషియల్‌గా రాలేదు. గత బోర్డ్ సమావేశంలో మొత్తం మఠానికి ఇవ్వాలన్న నిర్ణయం తీసుకొన్నట్లుగా ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అఫీషియల్‌గా రాలేదు.

( అంతరాయం )

వీరికి దేవుడు ఎంత ముఖ్యమో, మాకు అంతకన్నా రెండింతలు ముఖ్యము. అక్కడున్న పవిత్రతను కాపాడాలనేదే మా ఉద్ధేశ్యం. ఈ ప్రభుత్వ ఉద్ధేశ్యము అది. అక్కడ పర్యావరణ ఆటంకాలు కలిగించే విధంగా ఎవరు ప్రయత్నించినా ఈ ప్రభుత్వం సహించదు. మేము మఠాల విషయం విన్నాము, అఫీషియల్‌గా సదరు కాగితాలు రాలేదు.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః ప్రభుత్వ వర్షన్ చెబుతున్నారు.

శ్రీ జె. సి. దివాకర రెడ్డిః ప్రభుత్వం ఇంతవరకూ ఏ రెజల్యూషన్‌ని అందుకోలేదు. ఆ రెజల్యూషన్ వచ్చినప్పుడు అనుమతించడమా, లేదా అనేది ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. కొత్త మఠాలకు ఇవ్వవలసిన అవసరం లేదనే విషయంలో ప్రభుత్వం స్పష్టంగా ఉంది.

శ్రీ ఎన్. అమర్‌నాథ్ రెడ్డిః తమ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మంత్రిగారిని రమ్మనమనండి. మేము ప్రూవ్ చేస్తాము. లేదంటే హౌజ్ కమిటిని వేయమనండి. తప్పకుండా నిజాలు బయటకు వస్తాయి. దానికి సంబంధించి ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయి. కొండనంతా దోచుకుంటున్నారు. ఎన్ని అన్యాయాలు జరుగుతున్నాయో చూడమనండి. హౌజ్ కమిటిని వేయమనండి.

మిస్టర్ స్పీకర్ః అటువంటి ప్రపోజల్స్ లేదన్నారు. ఏదైనా ఉంటే స్పెసిఫిక్‌గా చెబితే మంత్రిగారు రెస్పాండ్ అవుతారు. దాని మీద ఏదైనా స్పెసిఫిక్‌గా ఉంటే చెప్పండి.

శ్రీ ఎన్. అమర్‌నాథ్ రెడ్డిః అక్కడ పూజలు చేస్తూ ఉంటే కూడా నోటీస్‌కి రాలేదంటే ఏమిటి?

( అంతరాయం )

హౌజ్ కమిటీని వేయమనండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః హౌజ్ కమిటి ఎందుకు? నాకు అర్థం కావడం లేదు.

శ్రీ ఎన్. అమర్‌నాథ్ రెడ్డిః మీకు తెలియదు కాబట్టి, హౌజ్ కమిటి వేస్తే అందరూ తెలుసుకుంటారు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః అర్థం చేసుకోండి. తెలియకుండా ఎలా మాట్లాడతారు? నా దృష్టికి వచ్చింది. టి.టి.డి., బోర్డ్‌వారు మఠాలకు ఇవ్వాలని ఆలోచన చేస్తున్నారు. వారు రెజల్యూషన్ చేశారు. మాకు ఆ రెజల్యూషన్ కాపీ ఇంతవరకూ అందలేదు. ఆ రెజల్యూషన్ కాపీ అందిన వెంటనే అనుమతించడమో, అనుమతించకపోవడమో అనేది ప్రభుత్వం మీద ఆధారపడి ఉంది. ఈ రోజు ప్రభుత్వానికి కొత్తవి ఇవ్వడానికి ఏ మాత్రమూ అంగీకారం లేదన్న మాట స్పష్టంగా చెబుతున్నాను.

( అంతరాయం )

టి.టి.డి. రెజల్యూషన్ చేసిన మాట నాకు వినబడింది. నాకు రెజల్యూషన్ కాపీ రావాలి. వచ్చిన తరువాత ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకుంటుంది.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః ప్రభుత్వం తరఫున వారు చెప్పారు. అది కాక ఇంకా ఏమైనా ఉంటే చెప్పండి.

శ్రీ ఎన్. అమర్ నాథ్ రెడ్డిః ముక్తేశ్వరరావు ఏమి చెప్పారో చెప్పమనండి, ఆ రిపోర్ట్....

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః వారి బాధ ఏమిటో గోల చేయకుండా చెప్పమనండి

మిస్టర్ స్పీకర్ః కమిటి రిపోర్ట్ వారు అడుగుతున్నారు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః నేను హౌజ్ ముందు పెడతాను. లేదా కావాలంటే పంపిస్తాను.

## బాలకార్మిక వ్యవస్థను రూపుమాపుట

ప్రశ్న నెం. 105 (4888)

సర్వశ్రీ డి. శ్రీధర్ బాబు (మంథని), జె. రత్నాకర రావు (బుగ్గారం ) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ప్రభుత్వం బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించే ఉద్దేశ్యంతో మరొక ప్రాజెక్ట్‌ను ప్రవేశపెట్టే అవకాశమున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, కొత్త పథకపు వివరాలు ఏమిటి?
ఇ) ఈ పథకాన్ని ఎప్పటికి అమలు చేస్తారు?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి )ః**

అ) అవునండి
ఆ) కర్నూలు, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాలలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం రు.40.00 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆధారితపాజెక్టు అనే మిరొక ప్రాజెక్టును చేపట్టే విషయాన్ని ప్రభుత్వం ఇప్పటికే పరిశీలించింది. ఈ ప్రాజెక్టు సర్వ శిక్షా అభియాన్, జాతీయ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రాజెక్టు కార్యకలాపాలకు కాంప్లిమెంటరీగా ఉంటుంది. ఈ ప్రాజెక్టులో 50 శాతం ప్రభుత్వ విరాళం, 50 శాతం అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) విరాళం చేరివుంటాయి.
ఇ) ఈ పథకాన్ని 2006-07 సంవత్సరంలో అమలుపరచడమవుతుంది.

శ్రీ జె. రత్నాకర రావుః దాదాపు 10 సంవత్సరాల నుండి బాలకార్మికుల వ్యవస్థ గురించి ఎన్నో కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. దాదాపు 10 సంవత్సరాలు బహుశా రు.200 కోట్లు ఖర్చు చేసాము. ఈనాడు ఉన్న బాల కార్మిక వ్యవస్థ ఏ విధంగా ఉందంటే, చాలా మంది అధికారుల దగ్గర, ఇక్కడున్న సభ్యుల దగ్గర, మనందరి దగ్గర బాలకార్మికులు పని చేస్తున్నారు. ప్రభుత్వ పరంగా విద్య కొరకు వారికి బ్రిడ్జ్ స్కూల్ పెట్టాము. తద్వారా ఎవరయితే విద్య పొందుతున్నారో వారికి రు.20,000 ఇచ్చి ప్రతీ నెలకు రు.300 చొప్పున ఇచ్చే కార్యక్రమం ఉంది. సుప్రీం కోర్ట్ ఆదేశం ఉంది. కేంద్ర ప్రభుత్వం రు.40 కోట్లు ఇస్తే, ఈ బాలకార్మికులకు ఇచ్చింది కేవలం రు.4 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగిందనే మాట విన్నాము. బాల కార్మిక వ్యవస్థ ప్రత్యేకంగా పట్టణాల్లో కొంత మంది పల్లెటూర్ల నుండి వచ్చిన పిల్లలను దగ్గర పెట్టుకొని ఉండడానికి స్థలం ఇచ్చి, తినడానికి అన్నం పెట్టి, చెత్తా చెదారాలన్నీ జమ చేయిస్తున్నారు. వారికి ఇచ్చే కార్యక్రమం కాకుండా , వారిని హింసించిన కార్యక్రమాలు ఉన్నాయి. గత రెండు సంవత్సరాల క్రింద ఐ.పి.ఎస్., ఆఫీసర్ దగ్గర నుండి ఒక ఆడపిల్ల వెళ్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. నన్ను దెబ్బలు కొడుతున్నారని , ఇంట్లో పని చేయించుకుంటున్నారని చెప్పింది. అది మనందరి దృష్టికి వచ్చింది. ఈనాడు ఈ పైలెట్ ప్రాజెక్ట్ మూడు జిల్లాల్లో అంటే మహబూబ్‌నగర్, కర్నూలు, హైదరాబాదులో తీసుకోవడం జరిగింది. ఇందులో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం మిగతాది ఐ.ఎల్.ఓ., విరాళం చేరి వుంటాయన్నారు. ఈ మూడు జిల్లాలకు కాకుండా మిగతా జిల్లాలకు విస్తరింప చేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పక్క రాష్ట్రాలలో అంటే తమిళనాడులో బాల కార్మికులు విముక్తి పొందిన తరువాత వారికి రు.20,000 ఇచ్చే కార్యక్రమం ఉంది. వారికి చదువు చెప్పే కార్యక్రమం ఉంది. వారి చదువు అయిన తరువాత వారు కార్మికులుగా మారకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.
ఉ.10.20

ఇంతవరకు కార్మికశాఖ వారు ఈ సబ్జక్ట్ డీల్ చేయగా, నేడు వేరో శాఖకు మార్చడం వల్ల నష్టం జరుగుతోందన్న అపోహ ప్రజల్లో ఉంది. దీనికి మంత్రి గారు వివరంగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి :- అధ్యక్షా, నేను సమాధానం వివరంగానే చెపుతాను. అంతర్జాతీయ కార్మిక సంస్థ ద్వారా, రాష్ట్రంలో బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకి మొదటి ప్రాజెక్టు 19.10.1999లో ప్రారంభమై, తొలి దశ కార్యక్రమం 2004 మార్చి31కి ముగిసింది. ఇది ఎందుకు చెప్పాల్సివచ్చిందంటే, ఇప్పుడు తీసుకొనే కార్యక్రమాల వివరాలు చెపుతున్నారు, గతంలో ఏమి జరిగింది, ఎవరిచ్చారు అని అడుగుతారు, కాబట్టి దానికి చెప్పాల్సి వచ్చింది. ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు రెండోదశ ప్రాజెక్టును 2006-07లో చేపట్టడం జరుగుతుంది. రూ.40 కోట్ల వ్యయంతో దీనిని మొదలు పెట్టబోతున్నామని చెప్పాను. దీనికి నాలుగు కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారు. మిగతా సొమ్ము ఏమైందని అడుగుతున్నారు. అది ఇంకా మొదలు కాలేదు. ప్రతిపాదించారని అన్నాము. 2006-07లో అమలౌతుంది. మొదటి దశ పైలట్ పద్ధతి మాదిరిగానే హైదరాబాద్, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ ప్రాజెక్టులు అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. మిగతా జిల్లాల గురించి సభ్యులు ప్రస్తావించారు. ఇక్కడ బాల కార్మిక వ్యవస్థ ఎక్కువగా ఉందని ఐడెంటిఫై చేయడం

జరిగింది. అందువల్ల, ఈ మూడు జిల్లాలను ఈ ఫేజ్‌లో తీసుకొంటున్నాము. మిగతా జిల్లాలను కూడా తీసుకోవాల్సిన చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను. రెండవ దశలో పట్టణ బాల కార్మికులు, వయోజన బాలురకు నైపుణ్యాల్లో శిక్షణ, సంపూర్ణ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో సంబంధిత యజమానులు, కార్మిక సంస్థలు మరియు సమాజ భాగస్వామ్యానికి సంబంధించిన విధి విధానాలపై ప్రాముఖ్యతను ఇవ్వడం జరుగుతుంది. 2004-05వ సంవత్సరంలో జరిపిన సర్వే ప్రకారం, రాష్ట్రంలో ఇంకా 4 కోట్ల23లక్షల మంది పిల్లలు బడి బయట వున్నారు. మన లెక్కల ప్రకారం వారు బడి బయట ఉంటే వారిని బాల కార్మికులుగా గుర్తించాలనేది మనకు ఇచ్చిన ఆదేశం. దాని ప్రకారం వీరందరిని బాల కార్మికులుగా గుర్తిస్తున్నాము. వీరందరినీ పనులు మాన్పించి బడిలోకి చేర్చగలిగితే మన రాష్ట్రంలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించవచ్చు. ఇప్పటికే మొదటి దశ కార్యక్రమాలను అమలు చేశాము. ఇప్పుడు రెండవ దశ కార్యక్రమాన్ని 5 అనుసంధాన విధానాలతో అమలు చేయబోతున్నాము. ఇవి ఏమంటే ఒకటి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన. ఇందులో భాగంగా ఆర్థిక కౌన్సిలింగ్ జరిపి జీవనోపాధి విధానాన్ని తెలియజేయటం, ప్రభుత్వం మరియు ఇతర భాగస్వామ్య సంస్థల్ని ప్రోత్సహించటం, సమాజంలో చైతన్యం కలిగించటం జరుగుతుంది. రెండవది. పట్టణ ప్రాంత విధానాన్ని అభివృద్ధి పరచి అమలు చేయటం. ఇందులో భాగంగా హైదరాబాద్ నగరంలో వున్న బాలకార్మికుల కోసం ప్రత్యేక విధానం అమలు చేయడం జరుగుతుంది. మూడవది. వయోజన బాలురకు నైపుణ్యాల్ని అభివృద్ధి పరచి అవకాశాల్ని మెరుగు పరచడం. ఇందులో భాగంగా వృత్తివిద్యా ప్రణాళికను తయారుచేసి, యజమానులతో సంబంధాల్ని పెట్టుకొని నూతన అభివృద్ధి విధానాన్ని అమలు పరచడం జరుగుతుంది. నాలుగవది. యజమానులు, కార్మిక సంస్థల సహకారం తీసుకవడం. ఐదవది. సమాజభాగస్వామ్యం. ఇందులో సమాజంలోని స్వచ్ఛంద సేవా సంస్థల ఇతర సేవాతత్పరుల సహాయం తీసుకోవటం జరుగుతుంది. ఈ అయిదు విధానాల ద్వారా రాష్ట్రంలోని బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించి, పిల్లలందర్నీ బడిబాట పట్టించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేస్తున్నాను. అంతేకాకుండా, కొత్త పథకాన్ని, రాష్ట్ర స్థాయిలో లేబర్ సొసైటీ ని ప్రారంభించి అన్ని జిల్లాల్లో విస్తరించే ప్రయత్నం చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అంతేకాకుండా, బాల కార్మికులని విముక్తిని చేసి వారికి పునరావాసం కార్మికశాఖ కల్పిస్తోంది. విద్యా శాఖకు సంబంధించినంత వరకు బాల కార్మికులను బడికి తీసుకురావడం వరకు వచ్చే కార్యక్రమాన్ని చేస్తున్నాము. అంతేకాకుండా ఈ రోజు ఎన్.సి.ఎల్.పి. ద్వారా బాల కార్మికులకు ప్రత్యేక పాఠశాలలు1090 మంజూరు చేస్తే, అన్ని అవసరం లేదని 1063 మాత్రమే నిర్వహణలో ఉన్నాయి. అలాగే ఈ బాల కార్మికుల సంఖ్య నాలుగు లక్షల 23వేల714 గా లెక్క తేలింది. ఈ లెక్కలు 'డైస్'డాటా ప్రకారం చేయించాము. సర్వే ప్రకారం చేయించిన లెక్కలే ఇవి. గాలి మాటలు కావు. 2001 సెన్సెస్ ప్రకారం 12లక్షల30వేల మంది బడి బయట ఉన్నారని లెక్క తేలితే ఈ సంఖ్యను నాటి నుండి 2005 మార్చి 31 నాటికి 4లక్షల23వేల 714గా తగ్గించడం జరిగింది. ఇంత మార్పు తెచ్చామని అంటే దీనిని అందరం హర్షించాలి. అంతే కాకుండా ప్రతి ఒక్కరి భాగస్వామ్యం, అవేర్‌నెస్ తప్పనిసరిగా కావాలి. కేవలం ప్రభుత్వం తీసుకొనే చర్యలు, ప్రభుత్వం ఇచ్చే జీ.ఓ.ల వల్ల ఈ వ్యవస్థ మారుతుందంటే కష్టతరమైన విషయం. ప్రభుత్వం చేయాల్సిన పని ప్రభుత్వం చేస్తుంది. ప్రజల భాస్వామ్యంతో అవేర్‌నెస్ గురించి తెలియజేయడం జరిగింది. మన దగ్గర కొన్ని ఇళ్లలో చిన్న పిల్లలు పనిచేస్తున్నారు. మన అనే దగ్గర నుండి మొదలు పెడితే , అందరూ ఆలోచిస్తే ఈ వ్యవస్థను బాగు చేయడానికి అవకాశం ఉంటుంది. అప్పుడే అందరం ముందుకు వెళ్ల గల్గుతామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జె. రత్నాకరరావు :- 1991లో కుడిపూడి ప్రభాకరరావు గారు, రంగారావు గారు ఇద్దరు ఉన్నారు. వారు సమాధానం చెపితే, 'నేను దణ్ణం పెడతాను, మాకు సమాధానం వద్దు' అనే విధంగా వారి సమాధానం ఉండేది. ఇప్పుడు మంత్రి గారు సమాధానం ఎంత పొడుగ్గా చెప్పారంటే.... విముక్తి పొందిన బాల కార్మికులకు ఎంత మందికి మీరు సహాయం చేశారు. బాలా కార్మికులు ఎవరైతే చదువుకొని బయటకు వచ్చారో, వారికి మీరు ఏ సదుపాయాలు కల్పించారు. వీరి విషయంలో ఏమి ఆలోచిస్తున్నారు. బాల కార్మికులు ఎవరి ఇళ్ల దగ్గరైతే పనిచేస్తున్నారో అటువంటి వారిపై ఏమి చర్యలు తీసుకొంటున్నారు.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి :- ఇప్పటి వరకు ప్రత్యేక పాఠశాలల్లో చేర్పించబడిన బాల కార్మికులు 1999లో 99 లక్షల 55వేల239 మంది. ప్రధాన విద్యా స్రవంతిలో చేర్చబడిన బాల బాలికలు 71వేల 901 మంది. ఆంధ్ర ప్రదేశ్ గురుకుల పాఠశాలల్లో ప్రవేశం పొందిన వారు 8352మంది. వృత్తి విద్యలో శిక్షణ పొందిన వారు 71వేల900పైన విద్యా స్రవంతిలో బాలికల లెక్క ఇక్కడ వస్తుంది. వృత్తి విద్యలో ప్రస్తుతం శిక్షణ పొందుతున్న వారు 55,239. ఇవి డైస్ డేటా ప్రకారం మాదగ్గర ఉన్న సమాచారం అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- లీగల్ యాక్షన్ ఏమి తీసుకొంటారో చెప్పమంటున్నారు.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి :- లీగల్ యాక్షన్ కూడా తప్పకుండా తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. కేవలం ప్రభుత్వం ద్వారా మాత్రమే జరగదు. అందరి భాగస్వామ్యం, అవేర్‌నెస్ ఉంటే తప్పకుండా మార్పు వస్తుంది. అందరి సలహాలతో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

ఉ. 10.30

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

### విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలంలోని కాలువ చివర ప్రాంతానికి నీటి సరఫరా

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.105-ఎ(5332-సి )

Sarvasri R.Venkata Sujay Krishna Ranga Rao (Bobbili) - Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state:

a. Whether it is a fact that the farmers of tail end point in Bobbili Mandal, Vizianagaram district are not getting their share of water to which they are entitled from Vengalaraya Sagar.
b. Whether it is also a fact that the officials of the Irrigation Department are colluding with the farmers of Makkwa Mandal and diverting water for their needs denying the supply of entitled quantity of water to the above said tail end point: and
c. If so, the action taken by the Government in this regard.

**MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION(SRI P.LAXMAIAH):**

a . No Sir,

b and c : No Sir.

Action is being taken to repair the canals and improve water supply to entire ayacut.

శ్రీ ఆర్. వెంకట సుజయ కృష్ణ రంగారావు : అధ్యక్షా, వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు అన్నది జలగం వెంగళ రావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బొబ్బిలి చుట్టు ప్రక్కల ప్రాంతాలకు సాగు నీరు అందించాలన్న ఉద్దేశ్యంతో చేపట్టబడింది. అయితే ఎర్లీ నైంటీస్ వరకూ అది కమిషన్ కాలేదు. ఈ ప్రాజెక్టు 1990 వ సంవత్సరంలో కమిషన్ అయింది. టోటల్ ఆయకట్‌కు 24 వేల 700 ఎకరాల భూమికి రైట్ మెయిన్ ఛానెల్ ద్వారా బొబ్బిలి నియోజక వర్గంలో , బొబ్బిలి మండలం, సీతా నగరం మండలాలకు సుమారు 10 వేల ఎకరాలకు నీరు రావాలి. 1990 వ సంవత్సరం నుంచి ఈ ప్రాజెక్టు మొదలయినప్పటికీ, సీతానగరం, బొబ్బిల మండలాలకు ఏనాడూ నీరు రాలేదు. ప్రతి సంవత్సరం అధికారులను అడిగితే వారు నీరిస్తామని ఒప్పుకుంటున్నారు. ఈ ప్రాజెక్టు ప్రిపేర్ చేయబడింది 40 వేల ఎకరాలకు నీరు అందించడానికి అయినాసరే, 24

వేల 700 ఎకరాలకు మాత్రమే  కమీషన్ అయింది.    బొబ్బిలి, సీతానగరం మండలాలలో  టేల్ ఎండ్ ఏరియా గ్రామాలకు  నీరు అందడం లేదు.

ఈ ప్రశ్న ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చేదేమంటే , రైట్ మెయిన్  ఛానెల్ ముందు మక్కు మండలం నుంచి మాకు నీరు రావాలి.  అక్కడి  రైతులు క్రాస్ బెల్ట్ వేసి, పైప్పు వేసి నీరు తీసుకుని పోతున్నారు.  దాని వలన మాకు నీరు వచ్చే పరిస్థితి లేదు.    నేను అసెంబ్లీకి రాకముందు కూడా  పర్సనల్‌గా  ఆ ప్రాంతానికి అధికారులను తీసుకు వెళ్లి పరిస్థితులను చూసాను.    అప్పుడు కూడా అధికారులు ఆరు తడి పంటలకు బొబ్బిలి మండలాలకు నీరు ఇస్తున్నామంటునారు.    కలెక్టరు గారు రెజెల్యూషన్ అప్రూవ్ చేశారు.   మాకు ఇప్పటికీ నీరు రావడం లేదు.  మక్కు మండలంలో ఇదే పరిస్థితి కొనసాగితే మాకు నీరు వచ్చే పరిస్థితి లేదు.  మంత్రి గారు దీనికి సంబంధించి తమ సమాధానంలో ఎటువంటివీ జరగడం లేదని చెప్పారు.   నేను స్వయంగా వెళ్లి చూశాను.  అధికారులను తీసుకు వెళ్లి చూసాను.  మక్కు మండలంలో  ఈ విధంగా నీరు  తీయడం వల్ల  మరో 5 వేల ఎకరాలకు కాదు.  మాకు అసలు  నీరు రాకుండా చాలా అన్యాయం జరుగుతున్నది.   దీనిని  మంత్రి గారు గమనించాలి.

రైట్ మెయిన్ ఛానెల్   పనులు  అన్నది  300 క్యూసెక్కు నీటికి  ఎటాచ్ అయినా సరే,  అక్కడ ఒత్తిడి తెచ్చి ఎక్కువ నీరు  ఇవ్వాలని ప్రయత్నం చేస్తే 150 క్యూసెక్కు నీరు ఫ్లో అయ్యే సరికి  అనేక చోట్ల  బ్రీచెస్ పడి  ఆ ప్రాంతం వారు చాలా ఇబ్బందులు పడవలసి వస్తున్నది.   దీనికి కారణం  అక్కడ      బండ్స్ వీక్ అయిపోయి , మరమ్మత్తులు చేయవలసి ఉన్న పరిస్థితులే.   మరొక కారణం  ఇక్కడ షట్టర్స్  ఆర్ఎమ్‌సికి  52 ఉండాలి.  అయితే  10 షట్టర్సు కూడా లేవు.   రిపేర్సు చేయించవలసిన పరిస్థితులున్నాయి.   అలా చేయించకపోతే మాకు న్యాయం జరగదు.    మేము ఈ విషయమై  అధికారులను అడిగితే  ఒక 86 లక్షల 20 వేలతో ఎస్టిమేషన్ వేసి  ప్రభుత్వానికి పంపించాము అంటున్నారు.    అది మంత్రి గారి వద్ద ఉంది అంటున్నారు.  ఈ రిపేర్సును వెంటనే  టేకప్ చేయవలసిందిగా  కోరుతున్నాను.

కొత్తగా  వెంగళరాయ సాగర్‌కు అదనంగా 5 వేల ఎకరాల ఆయకట్‌కు  టెండర్ ప్రపోజల్ ఖరారు అయింది.   ఈ పనులు చేపట్టక పోతే   కొత్తగా ఇస్తామన్న అదనపు 5 వేల ఎకరాల టేల్ ఎండ్ భూములకు నీరు వచ్చే పరిస్థితి లేదు.

అదే విధంగా ఈ మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి  20  ట్యాంక్సు ఉన్నాయి.    ప్రాజెక్టు రావడం మూలంగా ఈ మైనర్ ఇరిగేషన్ ట్యాంక్సుకు ఫండ్సు ఇవ్వడం లేదు.   కాబట్టి  ఇవి మరమత్తులు లేకుండా పోతున్నాయి.  ఈ విషయమై కూడా  మంత్రి గారిని ప్రత్యేకంగా ఆలోచించవలసిందిగా  కోరుతున్నాను.

అలాగే ఆర్ అండ్ సి లో 3 వెంట్స్ ఉన్నాయి.   వాటిలో 2 వెంట్స్  కంప్లీట్‌గా కాంక్రీట్‌తో క్లోజ్ చేయబడ్డాయి.  అది ఎవరు చేశారో, ఎప్పుడు చేశారో , ఏ విధంగా చేశారో  తెలియడం లేదు.   అక్కడ  వారిని అడిగితే ఏమీ తెలియదు అంటున్నారు.   ఆ విధంగా ఇల్లీగల్‌గా  కాంక్రీటు  వేయడం  ఎప్పుడు  జరిగిందో అధికారులకు తెలియదంటున్నారు.  వెంటనే మంత్రి గారిని దీనికి సంబంధించి  యాక్షను తీసుకుని, వెంట్స్‌ను వెంటనే ఓపెన్ చేయించి, బొబ్బిలి, సీతానగరం మండలాల రైతులకు నీరు అందించడానికి ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :  అధ్యక్షా, వెంగళరాయ సాగర్  నిర్మాణం  దాదాపు 10 సంవత్సరాల క్రితం జరిగింది.  ఇది 1999 వ సంవత్సరంలో పూర్తి అయింది.  అప్పటి నుంచి  రబీ లోనూ, ఖరీఫ్ లోనూ నీరు  ఇవ్వడం అంటే  ఆ నీటిని మెయిన్టెయిన్ చేయడానికి సమయం తక్కువగా  ఉంది.   కాబట్టి  దాని గురించి శ్రద్ధ చూపించబడలేదు.  అయితే గత సంవత్సరం అధిక వర్షాలు వచ్చి, వరదలు వచ్చాయి.    దానితో  బ్రీచ్‌లు పడ్డాయి.    వాటిని వెంటనే రిపేర్ చేయడానికి  రూ. 86 లక్షల 20 వేల

ఎస్టిమేషన్ ప్రభుత్వానికి వచ్చింది. దానితో బాటు మరో 5 వేల ఎకరాలకు అదనంగా అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. టెండర్సు కూడా 28 డిసెంబరులో పిలవడం జరిగింది. ఈ విధంగా త్వరలో రిపేర్సు కు శాంక్షన్ చేసి పనులు చేపట్టడం జరుగుతుందని గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను.

శ్రీ కె. కళా వెంకట్రావు (ఉణుకూరు): అధ్యక్షా, నా నియోజక వర్గంలో బొబ్బిలి, సీతానగరం, బెంజిపేట ఇందులో ఉన్నాయి. మంత్రి గారిని ఇప్పుడే గౌరవ సభ్యులు అడిగారు. 40 వేల ఎకరాలకు రావలసిన ప్రాజెక్టు ఆయకట్ ఇప్పటి వరకూ 25 వేల ఎకరాలకు వచ్చిందని. తర్వాత ఉన్న 5 వేల ఎకరాలకు 4 కోట్ల పై చిలుకు టెండర్సు ఆమోదించామని చెప్పి మంత్రి గారు చెప్పారు . తమ ద్వారా మంత్రి గారిని అడిగేది 40 వేల ఎకరాలకు కావలసిన సఫిషియంట్ వాటర్ వస్తుందా లేదా? ప్రాజెక్టులో వచ్చే 5 వేలతో సహా రిమైనింగ్ 10 వేల ఎకరాలు మొత్తం ఎకరాలకు టెండర్సు పిలవడానికి ప్రభుత్వానికి ఏమైనా అభ్యంతరమా? 4 కోట్ల 5 వేల ఎకరాలకు టెండర్సు పిలిచామంటున్నారు. దానితోబాటు రిపేర్సు కూడా చేయాలి. రిపేర్సు చేయకపోవడం వల్ల రైతులకు కావలసిన నీరు రావడం లేదు. కాబట్టి, వెంటనే మార్చి లోపు రిపేర్సు టేకప్ చేస్తారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, నేను సమాధానంలో మొదటిసారే ఈ విషయం చెప్పాను. 24,700 ఎకరాలకు మళ్లీ అదనంగా 5 వేల ఎకరాలకు నీరిచ్చే కార్యక్రమం ప్రారంభం చేస్తున్నామని. అదే విధంగా according to the information available, there is no scope for any additional Ayacut. ఒక వేళ మీ దృష్టిలో ఏదైనా ఉంటే మరొకసారి పరిశీలన చేస్తాము. అదే విధంగా టెండర్సు, రిపేర్సు కోరుతున్నారు. నేను ఇంతకు ముందే చెప్పాను. రూ.86 లక్షల 20 వేల ఎస్టిమేషను ప్రభుత్వ పరిశీలనలో ఉందని. త్వరలో దానిని పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటామని.

శ్రీ ఆర్. వెంకట సుజయ కృష్ణ రంగారావు : అధ్యక్షా, ఇల్లీగల్ క్లోజింగ్ ఆఫ్ వెంట్స్ గురించి మంత్రి గారు సమాధానంలో చెప్పలేదు. దాని మీద వెంటనే యాక్షను తీసుకోవాలి. అక్కడ ఇంజనీర్సు ఉన్నపుడు ఇదేదో గంటలో అయ్యే పని కాదు. డీటెయిల్డుగా పని చేయాలి. చేశారా లేదా? దానికి నిధులు ఎక్కడ నుంచి వచ్చాయి? వెంట్సును వెంటనే తెరిపించాలని, అందుకు తగు యాక్షను తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఇల్లీగల్ క్లోజర్ ఆఫ్ వెంట్స్ గురించి గౌరవ సభ్యులు అడుగుతున్నారు. దీనిని వెంటనే అధికారుల చేత ఎంక్వయిరీ చేయించి, తగు చర్యలు తీసుకుంటాము.

ఉ.10.40

## ప్రతిపాదిత మిడ్‌మానేరు ప్రాజెక్టు గ్రామస్థులకు సహాయ పునరావాస చర్యలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .105–బి(5326-బి)

సర్వశ్రీ సి.హెచ్.రాజేశ్వరరావు (సిరిసిల్ల), ఎస్.మారుతి (చొప్పదండి), వి.నరేందర్‌రెడ్డి(మహబూబాబాద్) – గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) కరీంనగర్ జిల్లా, బోయినపల్లి, సిరిసిల్ల మండలాలలోని 12 గ్రామాలు ప్రతిపాదిత మిడ్ మానేరు ప్రాజెక్టు క్రింద ముంపుకు గురిఅయ్యే విషయం వాస్తవమేనా;

ఆ) అసలు గ్రామం వెలుపల ఉంటున్నప్పటికి, మన్వాడ గ్రామంలోని వ్యవసాయ భూములు ప్రతిపాదిత మానేరు డ్యామ్ పరిధిలోకి వస్తున్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, భూములను సేకరించడానికి,సంబంధిత గ్రామస్తులకు సహాయ, పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం ఇప్పటికే చేపట్టిన చర్యలు ఏమిటి?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

అ) లేదండీ.

ఆ) అవునండీ

ఈ) 10.2.2006 తేదీన పనిని ఏజెన్సీకి అప్పగించడమయింది. డ్యామ్ లైన్ అలైన్‌మెంటుకు సంబంధించిన దర్యాప్తును ఇంకా ఖరారు చేయలేదు. డ్యామ్ లైన్ అలైన్‌మెంట్ ఖరారు అయిన వెంటనే కాలువల విషయంలో మాదిరిగా భూముల సేకరణకు సంబంధించి అవసరమైన చర్యను చేపట్టడమవుతుంది. గ్రామస్థుల పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రస్తుత ఆర్ అండ్ ఆర్ విధానాన్ని పాటించడం జరుగుతుంది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు: ఇది నా నియోజకవర్గంలో గ్రామాలు వరద కాలువ క్రింద గ్రామాలు ముంపుకి గురి అయ్యే విషయం వాస్తవమా అన్న గ్రామాలు మొదటి ప్రశ్నకు లేదండీ అన్నారు. నేను 12 గ్రామాలు మునిగి పోతున్న మాట వాస్తవమా అన్నాను. లేదండి, ఎన్ని లేవు, ఏమి ఉన్నాయి, స్పష్టంగా సమాధానం చెబితే నాకు అర్థం అవుతుంది. మన్వాడ అనే గ్రామంలో 70,75 శాతం భూములు ప్రిలిమనరీ సర్వే ప్రకారం డ్యామ్ క్రిందకు వస్తున్నాయి. 75 శాతం భూములు డ్యామ్ క్రింద పోయిన తరువాత గ్రామం మునిగిపోవడం లేదు. ఆ గ్రామస్థులు గ్రామంలో ఉండి లాభం ఏమిటి, వ్యవసాయ భూములన్నీ డ్యామ్ క్రిందకు పోతున్నప్పుడు గ్రామాన్ని కూడా స్వాదీన పర్చుకొని వాళ్లకి కూడా నష్టపరిహారం ఇవ్వాలని వారిని కోరుతున్నాను. నా ప్రశ్నలో కూడా స్పష్టంగా వున్నది మంత్రిగారు మరొకసారి స్పష్టం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవనీయులైన రాజేశ్వరరావు ప్రశ్నలో 12 గ్రామాలు అంటే నేను లేదు అన్నాను. 12 గ్రామాలు మునిగిపోవడం లేదు. రెండవ ప్రశ్నకు అవునండీ అని కూడా సమాధానం చెప్పాను, ఎందుకంటే what he asked was, 'whether it is also a fact that the agricultural lands in Manuvada village are going to come under the proposed Manair Dam while the village proper will remain outside the dam.' కాబట్టి దానికి సమాధానం అవునండీ అన్నాను. స్టెప్పు టేకెన్ నేను వివరించాను. అయిన బోయినపల్లి మండలం షాబాదుపల్లి , కుదురుపాక, వరదవెల్లి అదే విధంగా సిరిసిల్ల మండలంలో పీర్లవంచ, చింతలతాన ఈ 5 గ్రామాలు పూర్తిగా సబ్‌మెరిజిన్ క్రిందకు వస్తున్నాయి. అదే విధంగా పాక్షికంగా బోయినపల్లి మండలంలో మన్వాడ, కొత్తపేట, సిరిసిల్ల మండలంలో తాడూరు, సిరిసిల్ల సబ్‌మెర్జిన్ వుంటుంది. ఇందులో ముఖ్యంగా దాదాపు మన్వాడ గ్రామ పరిధి లోపల 713 ఎకరాలు ప్రయివేటు ల్యాండ్స్ అవి ముంపుకు గురి అవుతున్నాయి. దీని గురించి గౌరవ సభ్యులు అడిగిన విధంగా గ్రామం మునిగిపోన ప్పటికి కూడా భూములు మునిగిపోతున్న సందర్భంలో ఆ గ్రామానికి రిహ్యాబిలిటేషన్ అంటున్నారు. ప్రస్తుతం ఆర్ అండ్ ఆర్ పాలసీలో ఎఫ్ఆర్ఎల్ 100 మీటర్ల పైచిలుకు ఉన్న దానిని తీసుకొనే అవకాశాలు ఉన్నాయి అయినప్పటికి అధికారులను పంపించి మళ్లీ ఒకసారి ఇన్‌స్పెక్షన్ చేయించి అవసరమైన మేరకు తగుచర్యలు తీసుకుంటాము.

శ్రీ సి.హెచ్.రాజేశ్వరరావు: అధ్యక్షా, మంత్రిగారు మన్వాడ గ్రామంలో 700 ఎకరాలు కట్ట క్రిందకు పోతున్నాయి, మునిగిపోవడం కాదు దాని మీద డ్యామ్ వస్తుంది ఈ డ్యామ్ ప్రక్కన గ్రామం వున్నది. అది మునిగిపోవడంలేదు. మీరు అన్న 100 మీటర్లు, 400, 500 మీటర్లు వరకు వుంది. గ్రామం అంతా ఆ గ్రామస్థులు వ్యవసాయ భూములు మునిగిపోయిన తరువాత కట్ట క్రిందకు పోయిన తరువాత వాళ్లు గ్రామంలో ఉండి లాభం ఏమిటి? వాళ్లు ఎక్కడ బ్రతకాలి స్పెషల్ కేసు క్రింద ఆ గ్రామాన్ని మీరు ఎక్వైర్ చేసి నష్టపరిహారం ఇస్తూ రిహ్యాబిలిటేషన్ ఇస్తే వాళ్లు వేరే విధంగా బ్రతకడానికి ఆస్కారం వుంటుంది. ప్రత్యేక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని మంత్రిగారు మన్వాడ గ్రామాన్ని కూడా ఎక్వైర్ చేయడానికి నిర్ణయం చేస్తారా?

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఫ్లడ్ ఫ్లో కెనాల్ సంబంధించి మిడ్ మానేరు అనేటటువంటిది గుండె కాయవంటిది. మిడ్ మానేరు సంబంధించి 8 గ్రామాలు పాక్షికంగా 5 గ్రామాలు పూర్తిగా ముంపుకు గురై అయ్యేటటువంటి అవకాశం వుంటుంది. మేము అనేక సమీక్షా సమావేశాల్లో తెలియచేసినాము. మిడ్ మానేరు క్రింద డ్యామ్ కడుతున్నారని డ్యామ్ కట్టే దగ్గర ఇప్పటివరకు ఏమైనా భూమి సేకరించిరా? నిజంగా ఆ గ్రామం మునిగిపోకుండా మొత్తం భూములు మునిగిపోయిన తరువాత ఆ గ్రామాన్ని తీసుకోవడం అనేది న్యాయం. ఆ అవసరం వుంటుంది. గ్రామంలోని వాళ్లు అందరు తీవ్రంగా ఆందోళన చేస్తున్నారు. వాళ్లు విపరీతంగా పంటలు పండించుకుంటున్నారు. అందువల్ల వాళ్లకి సరైనటువంటి ప్యాకేజి ఇచ్చి, నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవలసిన అవసరం వున్నది, మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.లింగయ్య (నేరేళ్ల ): అధ్యక్షా, మిడ్ మానేరు క్రింద నా నియోజకవర్గంలో ఉన్న సుమారు 5,622 ఎకరాలు పోతుంది. ప్రభుత్వ అధికారులు అంచనాలు చేశారు. చీర్లవంచలో 3,354 ఎకరాలు పోతుంది ఇంకా 500 ఎకరాలు వున్నది. మొత్తం గ్రామం అంతా పోయినప్పటికి ఇంకా 500 ఎకరాలు మీరు తీసుకోవాలి. అదే విధంగా చింతలదాన్ 1480 ఎకరాలు, కందికట్కూర్ 920 ఎకరాలు, నా నియోజకవర్గంలో 2 మండలాలు ఎఫెక్టు అయిపోతున్నాయి. ఇప్పటివరకు తీసుకొనేచర్యలు పదే, పదే, సంబందిత మంత్రిగారు పంపిస్తున్నారా లేకపోతే అదికారులా క్లియర్‌కట్‌గా ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చారా, రాబోయే 3,5 సంవత్సరాలలో కాని ఎలాంటి అభివృద్ధి పనులు అక్కడ చేట్టవద్దు అని క్లియర్‌గా ప్రభుత్వ అధికారులు ఇవ్వడం జరిగింది. నిరుపేదలకు ఇళ్లు కట్టుకోడానికి ఇబ్బంది కలుతుంది. 3 సంవత్సరాలలో మన శాసన సభ కాలం ముగుస్తుంది. అప్పటివరకు భూములు తీసుకోవాలి, సదుపాయాలు కూడా కల్పించకుండా ఉత్తర్వులు ప్రభుత్వం ఇచ్చిందా, అధికారులు ఇచ్చినారా? దాని మీద దయచేసి మంత్రిగారు చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను. 920 ఎకరాలు కూడా తీసుకోండి, మిగతా భూమి అంతా ఎక్కడికి పోవాలి, గ్రామస్థులు ఎటుపోవాలి, దీని మీద ఒక సమగ్రమైన చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దానికి మొదటగా డ్యామ్ అలైన్‌మెంటు ప్రపోజల్ ఇంకా ఏజన్సీ నుంచి రాలేదు. కాని ప్రిలిమనరీగా నిర్ణయించిన అంచనాలు మేరకు ముంపునకు గురి అయ్యే గ్రామాలు అందులో షాబాదుపల్లి, కొదురుపాక, వరదపల్లి, సంకెపల్లి, రుద్రారం, అనుపూర్, కుడిమంజులా, చీర్లవంచ, చింతలతాను, షాబాదుపల్లెలో మొత్తం 628 ఎకరాలు, కొదురుపాక 4,293 ఎకరాలు, వరదపల్లిలో 1974 ఎకరాలు, సంకెపల్లిలో 472 ఎకరాలు, రుద్రారంలో 1471 ఎకరాలు, అనుపూర్‌లో 797 ఎకరాలు, కుడిమంజులా 226 ఎకరాలు, చీర్లవంచలో 3535 ఎకరాలు, చింతలతానులో 1545 ఎకరాలు, పాక్షికంగా సబ్‌మెర్జేస్ అయ్యే గ్రామాలు 5 ఉన్నాయి. మన్వాడ 713 ఎకరాలు, కొత్తపేట 158 ఎకరాలు, తాడువాలో 320 ఎకరాలు, సిరిసిల్లలో 164 ఎకరాలు, కొండికట్కూర్ 946 ఎకరాలు, రివర్‌పోర్లానీలో 4,028 ఎకరాలు, మొత్తం 21,271 ఎకరాలు ముంపునకు గురి అవుతాయని అంచనా వేయడం జరిగింది.

ఉ.10.50

డ్యామ్ ఎలైన్‌మెంట్ వచ్చిన తరువాత మన్వాడ విషయంలో పూర్తి నిర్ణయం తీసుకుంటాము. కాని ఇప్పటివరకు నిర్ణయించిన అంచనాలమేరకు మన్వాడ డ్యామ్ క్రిందకు వస్తుంది. అయితే మన్వాడలో ఉన్న భూములు డ్యామ్ పోర్షన్‌లోకి వస్తున్నట్లుగా సమాచారం ఉన్నది. డ్యామ్ ఎలైన్‌మెంట్ ప్రపోజల్స్ పూర్తిగా పరీక్షించిన తరువాత, దీని విషయంలో పూర్తి సమాచారం వచ్చిన తరువాత పూర్తి నిర్ణయం తీసుకుంటాము. విలేజ్‌కు పునరావాసం కల్పించాలనే దాంట్లో ఆలోచనలకుగాని, అనుమానాలకుగాని, అపోహలకుగాని తావులేకుండా అవసరమైనమేరకు ప్రభుత్వం ఖచ్చితంగా పునరావాస కార్యక్రమాన్ని, మెరుగైన పునరావాస కార్యక్రమాన్ని అందచేస్తుంది. ఏమాత్రం అవకాశం ఉన్నప్పటికీ గతంలో మాదిరిగా ఇప్పుడు కూడా ఈమధ్య

తీసుకున్న నిర్ణయాల మేరకు ఈ పునరావాసాన్ని కల్పిస్తాము. ఈ విషయంలో అనుమానాలకు ఆస్కారం లేదు. ల్యాండ్ ఎక్విజిషన్‌గురించి మాట్లాడారు. డ్యామ్ ఎలైన్‌మెంట్ ఇంకా అప్రూవ్ కాలేదు కాబట్టి ల్యాండ్ ఎక్విజిషన్ జరుగులేదు. ఈ ప్రపోజల్స్ పూర్తి అయినవెంటనే, అనుమతులు ఇచ్చిన వెంటనే అనుమానాలకు తావివ్వకుండా ప్రభుత్వం వెంటనే ఏయే గ్రామాల్లో ఎంత పోతుందనేది నిర్ధారించి పునరావాస కార్యక్రమానికి రూపకల్పన చేస్తుంది. దాదాపు 9 గ్రామాలను రిహబిలిటేట్ చేయటానికి మేము సూత్రప్రాయంగా అంగీకరించాము. వడియారం, క్రొత్తపేట, విలాససాగర్, వెంకటరాయపేట, గొల్లపల్లి, నాంపల్లి, సలాయిపల్లి, వల్లంపట్ల, ఓబులాపూర్‌లలో రిహబిలిటేషన్ సెంటర్స్ ఏర్పాటుచేయటానికి నిర్ణయించాము. మన్వాడ విషయంలో ఎటువంటి అనుమానాలకు తావివ్వకుండా అవసరమైన మేరకు తప్పనిసరిగా తీసుకుంటాము. చీర్లవంచెగురించి కూడా గౌరవసభ్యులు లింగయ్యగారు అడుగుతున్నారు. దానికి నేను ప్రత్యేకంగా చెప్పాను. 3,535 ఎకరాలకు పూర్తిస్థాయి అంచనాలు, అలైన్‌మెంట్ వచ్చిన తరువాత మిగతా విషయాలు సభ్యులకు తెలియచేస్తాను.

శ్రీ కె. లింగయ్య: అధ్యక్షా, తమరిద్వారా నేను మంత్రిగారిని అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. ఇంతవరకు భూములు ఎక్వైర్ చేయలేదు. కొన్ని భూములు ఐడెంటిఫై చేశారు తప్ప ఎక్వైర్ చేయలేదు. కాని ప్రభుత్వ అధికారులు, మిడ్‌మానేరుకు సంబంధించిన అధికారులు, ఇ.ఇ. స్థాయి అధికారులు ఈ గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు తీసుకోవద్దని చెప్పిన విషయం వాస్తవమా, కాదా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, మిడ్‌మానేరు ప్రపోజల్స్ మొన్న ఫిబ్రవరి 10వ తేదీనాడే ఏజన్సీలకు అప్పగించాము. సర్వే మరియు submitting of alignment and designs నార్మల్‌గా 6 నెలల సమయం పడుతుంది. ఇది మునిగే అవకాశం ఉంది కాబట్టి వేరే కార్యక్రమాలు తీసుకోవద్దని బహుశా చెప్పి ఉండవచ్చు. ప్రస్తుతం నావద్ద అయితే సమాచారం లేదు. Villages are being notified. They have to be published in the gazette. It is under process.

MR. SPEAKER: Essential services can be continued there.

SRI PONNALA LAKSHMAIAH: Yes, essential services will be continued there. ఈ 6 మాసాల కాలంలో నోటిఫికేషన్‌తోపాటు పునరావాస కార్యక్రమాలు ప్రారంభించే దిశలో ప్రభుత్వం పనిచేస్తుంది కాబట్టి వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: అధ్యక్షా, మన్వాడగురించి ప్రత్యేక దృష్టితో ఆలోచిస్తామని చెప్పినందుకు కృతజ్ఞతలు. ఇప్పుడు ఉన్న నిబంధనల ప్రకారం చూస్తే 100 మీటర్లు లేక 200 మీటర్ల వరకు కూడా గ్రామం పూర్తిగా రాదు కదా? అది 300 మీటర్లు లేక 400 మీటర్ల ఉండవచ్చు. అయితే గ్రామం పూర్తిగా నిష్ప్రయోజనం అవుతుంది. గ్రామస్తులు వ్యవసాయం చేసుకోవటానికి భూములు కూడా ఉండవు. కనుక రూల్స్‌ను సడలించి మన్వాడ గ్రామం మొత్తాన్ని రెహబిలిటేషన్ కోసం నిర్ణయించేందుకై పునరాలోచించాలి. అనుమానాలు ఎవరికీ లేవు. అయితే ప్రజల్లో ఆందోళన ఉన్నది. దానిని మీరే నివారించాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, మన్వాడ ముంపుకు గురికానప్పటికీ భూములు కోల్పోతున్నారు కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం ఉన్న నిబంధనలు వర్తింపచేయకుండా రిహబిలిటేషన్ చేయాలని అంటున్నారు. ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న పునరావాస కార్యక్రమం ఆకర్షణీయంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ఆ మన్వాడ ప్రజలు వేరేచోట రెహబిలిటేషన్ కావాలంటున్నారేమో ఏదేమైనా అధికారులను పంపించి అవసరమైన మేర కు తప్పనిసరిగా పునరావాస కార్యక్రమం చేసే ఏర్పాటుచేస్తాము.

# జీరో అవర్

శ్రీ సిహెచ్. వెంకట్రావు (పాయకరావుపేట): అధ్యక్షా, నీటిపారుదలశాఖ సలహాదారు సీతాపతిరావుగారు మొబిలైజేషన్ ఎమౌంట్ ఒక కాంట్రాక్టర్‌కు ఇవ్వవలసి వస్తే సి.ఇ. ప్రసాదరావు ఆ కాంట్రాక్టర్‌కు డబ్బు ఇవ్వలేదని సి.ఇ. ప్రసాదరావును కాస్ట్ పేరుపెట్టి, ఒక దళితుడని తిట్టారు. బ్లడీ ఫూల్ అని కూడా తిట్టారు. ఆవిధంగా జరిగిన తరువాత వారు ముఖ్యమంత్రిగారికి కంప్లైంట్ ఇచ్చారు. కంప్లైంట్ ఇచ్చిన తరువాత న్యాయం జరుగుతుందని ఆ దళిత ఆఫీసర్ ఆశిస్తే న్యాయం జరగకపోగా, ఏ చర్యా తీసుకోకపోగా అక్కడ ఉన్న ఆఫీసర్స్ అందరూ అతనిమీద ప్రెజర్ తీసుకువచ్చి నువ్వు సక్రమంగా పనిచేయటంలేదు, సస్పెండ్ చేస్తాము, నిన్ను ఉద్యోగంనుండి తీస్తామని కూడా బెదిరించటంవలన విధిలేని పరిస్థితుల్లో అతన కంప్లైంట్ విత్‌డ్రా చేసుకున్నాడు. దయచేసి దీనిపైన గవర్నమెంట్‌చేత స్టేట్‌మెంట్ ఇప్పించాలని కోరుతున్నాను. దళిత ఆఫీసర్‌పై ఈరకంగా హెరాస్‌మెంట్ ఉంటే పనిచేయలేరు. మీకు అనుకూలంగా పనిచేస్తే మంచివాడు, లేకపోతే పిచ్చివాడు, మాదిగ కొడకా లేక బ్లడీ ఫూల్ అనే సందర్భాలు ఉన్నాయి కాబట్టి దీనిపై స్టేట్‌మెంట్ ఇవ్వవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవసభ్యులు ప్రస్తావించిన అంశం ఇప్పటికే పరిశీలనలో ఉన్నది. తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. వెంకట్రావు: అధ్యక్షా, ............... (అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఇది జీరో అవర్. జీరో అవర్‌లో ఇంతకంటే ఎక్కువ సమాధానం రాదు. ప్రాధాన్యత ఉంటే వేరే రూల్‌క్రింద రండి, that will be examined. జీరో అవర్‌లో ఈవిధంగా స్పందించటం బాగుండదు. మిగతా సభ్యులు అవకాశాలు కోల్పోకూడదు. వారు మాట్లాడతారు.

డా. కె. నగేష్ (ఆలేరు): అధ్యక్షా, ఇది భద్రాచలం పేపర్ బోర్డ్‌కు సంబంధించినది. వీరు గత నెల, అనగా ఫిబ్రవరి 24వ తేదీనాడు క్రొత్త పల్ప్ యూనిట్ కోసం పబ్లిక్ హియరింగ్ పెట్టారు. భద్రాచలం పేపర్ బోర్డ్ ప్రెమిసిస్‌లో మీటింగ్ పెట్టారు. అక్కడ ప్రెజెంట్ జరిగే నష్టాన్ని వివరించకుండా, కిరాయి కూలీలను తీసుకువచ్చి అక్కడ ఎవరూ మాట్లాడకుండా చేశారు. తాడేపాక, రెడ్డిపాలెం, బూర్గంపహాడ్, నాగిరెడ్డికోలు మొదలగుచోట్ల సున్నపుమడ్డి మేటవేసి 40, 50 ఎకరాలలో ఉండటంవలన క్యాస్టిక్ సోడా, సోడియం కార్బొనేట్, సోడియం సల్ఫేట్ మొదలగునవి అన్నీ కూడా విడుదలై వాటివల్ల నీరు కలుషితమవ్వటమైనది. అక్కడి రజకులు బట్టలు ఉతకటానికి పోవాలంటే నడుం లోతువరకు మునగుతూ దానిని దాటుకుంటూపోవాలి. పశువులు చనిపోతున్నాయి. స్త్రీ, పురుషుల్లో సంతానోత్పత్తి తగ్గిపోతుంది. 1/70 యాక్ట్ ఆయా భూములలో ఎట్రాక్ట్ అవుతుంది కాబట్టి మరలా పబ్లిక్ హియరింగ్ కండక్ట్ చేయాలని కోరుతున్నాను. గిరిజనులకు అన్యాయం జరుగుతోంది. ప్రత్యేకంగా పొల్యూషన్ కంట్రోల్‌బోర్డ్‌వారితో మీటింగ్ కండక్ట్‌చేసి భద్రాచలం, బూర్గంపహాడ్ ప్రాంతాలవారికి న్యాయంచేయాలి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: గౌరవసభ్యులు నగేష్‌గారు చెప్పిన విషయం నోట్‌చేసుకున్నాను, తగు చర్యలు తీసుకుంటాము.

ఉ.11.00

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః మీరు దీనిని అంత ప్రాధాన్యత కలిగిన అంశం అనుకుంటే జీరో అవర్‌లో మెన్షన్ చేయడం తప్పు. జీరో అవర్ మెన్షన్ గురించి మీకు తెలుసు కదా? జీరో అవర్‌లో కేవలం నోట్ చేసుకుంటారు తప్ప స్టేట్‌మెంట్లు ఇవ్వడం వుండదు.దీనికి రూల్స్ కాని, పద్ధతులు కాని సాంప్రదాయాలు కాని పర్మిట్ చేయవు. దయచేసి కూర్చోండి.........

(తెలుగుదేశం సభ్యులు అంతరాయాన్ని కొనసాగిస్తూనే వున్నారు)

శ్రీ ఎం. ఎ.గఫూర్ః ఎట్లా సార్ ఇది? ఇదేం పద్ధతి సార్....... వాళ్ల ఇష్యూస్ వాళ్లకెంత ఇంపార్టెంటో మా ఇష్యూస్ కూడా మాకు అంత ఇంపార్టెంట్ కాదాసార్? వాళ్లు అలా చేయడం వలన ఇతరులు అవకాశం కోల్పోరా?

మిస్టర్ స్పీకర్ః జీరో అవర్ మెన్షన్స్ గురించి మీకు బాగా తెలుసు. అయినా ఈ విధంగా చేయడం వలన ఇతరుల అవకాశాలను కోల్పోయే పరిస్థితిని మీరు కల్పిస్తున్నారు. దయచేసి కూర్చోండి......

శ్రీ ఎం ఎ గఫూర్ః సార్ నేను జీరో అవర్ మెన్షన్‌కు వెళ్లేముందు మీ ద్వారా ఒక రూలింగ్ కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఉదయం సభకు హాజరై సభ పూర్తయ్యే వరకు సభలో వుంటున్నారు. కాని మంత్రులు సరిగా వుండడం లేదు. జీరో అవర్‌టైంలో అయినా మంత్రులకు మా ఆవేదనవెలిబుచ్చితే అర్థమవుతుందనుకుంటాము. స్పందించమని కూడా కోరడం లేదు. స్పందించకపోయినా వెంటనే నోట్ చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారు అంత బిజీగా వున్నప్పటికీ హౌస్‌లో కూర్చుంటున్నారు. మంత్రులకు అంతకంటే బిజీ పనులున్నాయా సార్? మేము ఎలక్ట్రిసిటీ మంత్రి గారికి స్పెసిఫిక్‌గా చెప్పాము సార్. చెప్పిన తరువాత కూడా వుండకపోవడం సమంజసం కాదు సార్. దీని మీద రూలింగ్ ఇవ్వాలి సార్. జీరో అవర్ మెన్షన్స్‌కు సంబంధించి మూడు రోజుల లోపల రిప్లై పంపించాలని మీరు సంబంధిత మంత్రులకు చెబుతున్నామంటున్నారు. మూడు రోజులు కాదు కదా 30 రోజులైనా ఆన్సర్స్ రావడం లేదు సార్..... మంత్రులు కనీసం వినడానికి కూడా ఇష్టం లేదంటే ఎందుకు సార్ ఈ సభా ఇదీ?

MR. SPEAKER : As far as Zero Hour mentions are concerned, earlier directions were given to the Cabinet to give reply in three days. నేను లెజిస్లేటివ్ అఫేర్స్‌మినిస్టర్ గారితో మాట్లాడతాను. I will again verify the whole thing and we will ensure that these things are covered up. We will take necessary action.

శ్రీ ఎమ్ .ఎ.గఫూర్ః సార్, ఇక ఇష్యూ విషయానికి వస్తే గతంలో వున్న ఎలక్ట్రిసిటీ బోర్డు ఇప్పుడు డివైడ్ అయ్యింది. ముక్కచెక్కలైంది. 25 వేల మంది పైగా కాంట్రాక్ట్ కార్మికులున్నారు. సర్వీసులు పెరిగాయి. డిమాండు కూడా పెరిగింది. ప్రస్తుతం కోటి 69 లక్షల సర్వీసులున్నాయి. ఈ విధంగా పెరిగిన సర్వీసులకు అనుగుణంగా ఎంప్లాయీస్‌ను పెంచాల్సిన అవసరమున్నప్పటికీ వారి సంఖ్య తరిగిపోతున్నది. వారు రిటైర్ అయిపోతున్నప్పటికీ వాటిని భర్తీ చేయడం లేదు. మా లెక్క ప్రకారం 37 వేల పోస్టులు ఖాళీగా వున్నాయి. ఈ ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించిన కంపెనీలలో ప్రస్తుతం థర్డ్‌పార్టీ కాంట్రాక్ట్ ద్వారా తీసుకుంటున్నారు. గవర్నమెంటు జి ఒ లకు విరుద్ధంగా ఆ విధంగా తీసుకున్న వారికిమినిమం వేజెస్ కూడా చెల్లించకుండా లోయస్ట్ లోయర్ దేన్‌గవర్నమెంట్ ఫిక్స్‌డ్ మినిమం వేజెస్ అని టెండర్స్ వేస్తే అప్రూవ్‌చేస్తున్నారు. దాని వల్ల ఈ రోజు ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించిన కంపెనీలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులునెలకు రు. 12 వందలు, రు. 15 వందలతో పని చేస్తూ తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని నిత్యం యాక్సిడెంట్లకు గురవుతూ అనేకమంది పిట్టల్లా రాలిపోతున్నారు. ఈ కాంట్రాక్ట్ కార్మికుల కోసం మేము చాలా కాలంగా ఆందోళన చేస్తున్నాము. ఈ కాంట్రాక్ట్ కార్మికులలో అర్హులైన వారిని రెగ్యులరైజ్ చేసి వారికి ఉద్యోగ భద్రత, మరియు వైద్య సదుపాయాల కోసం ఇ పి ఎఫ్ మరియు ఇ ఎస్ ఐ సౌకర్యాలను కల్పించాలని మేము డిమాండ్ చేస్తున్నాము. వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించినట్లయితే కనీసం వాళ్ల కుటుంబాల వారికి భద్రత వుంటుంది. కాబట్టి వారికి ఇ పి ఎఫ్, ఇ ఎస్ ఐ మరియు ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలంటూ చాలా కాలంగా ఆందోళను చేస్తున్నారు. మొన్న కూడా ఈ విషయాలపై డిమాండ్ చేస్తూ ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇక్కడికి వచ్చినప్పుడు పోలీసులు లాఠీలతో వాళ్లను

హైదరాబాదు నుండి తరిమేశారు. అందువలన మేము గవర్నమెంటును కోరేదేమంటే ప్రస్తుతం జూనియర్ లైన్‌మెన్స్ కాంట్రాక్ట్ బేసిస్ మీద పని చేస్తున్న వారు రెగ్యులర్‌కాదు కాబట్టి వాళ్లను కాంట్రాక్ట్ ఎంప్లాయీస్‌గా గుర్తించాలని కోరుతున్నాము. అదేవిధంగా వాళ్లకు ఇ పి ఎఫ్ మరియు ఇ ఎస్ ఐ అమలు చేయాలని కూడా మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఈ విషయమై ప్రభుత్వాన్ని స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి: నోట్ చేసుకున్నాము సార్, ఆ దిశలోనే ప్రభుత్వం ఆలోచిస్తుంది.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, ఇది ప్రాథమిక విద్యాశాఖకు సంబంధించిన అంశం. ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నెల నెలా సక్రమంగా జీతాలు దొరకని పరిస్థితి వున్నది. ప్రభుత్వం కేవలం దీనికి సంబంధించి ఉత్తర్వులు, జి ఒ లు మాత్రమే విడుదల చేసింది. కాని బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం వల్ల వారికి రెండు నెలల నుండి జీతాలు చెల్లించలేని పరిస్థితి వుంది. ముఖ్యమంత్రి గారి సొంత జిల్లా అయిన కడప జిల్లాలో కాని , ప్రాథమిక విద్యాశాఖ మంత్రి గారి సొంత జిల్లా అయిన నెల్లూరు జిల్లాలో కాని మిగతా జిల్లాలలో కాని పని చేస్తున్న ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించడం లేదు కాబట్టి దీని పైన తగు చర్య తీసుకొని కనీసం ఉగాది పండుగకు అయినా వాళ్లకు జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, ఈ విషయాన్నిపరిశీలించి వెంటనే పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకుంటామని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

جناب سید احمد پاشاہ قادری۔(MR. SYED AHMED PASHA QUADRI) محترم اسپیکر صاحب میں آپ کے ذریعہ وزیر بلدیہ کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ حیدرآباد کے فٹ پاتھ پر کاروبار کرنے والوں کو تخلیہ کرنے کیلئے نوٹسس دے دی گئی ہیں ۔ روڈ وائنڈنگ کے نام پر چارمینار کے پاس چوڑیوں کی دوکانات کو خالی کرنے کیلئے نوٹسس جاری کئے گئے ہیں ۔ مجلس اتحاد المسلمین فٹ پاتھوں پر کاروبار کرنے والوں کو ہٹانے کیلئے ہمیشہ حکومت کی پیش کش پر تعاون کیلئے تیار ہے بشرطیکہ انہیں کوئی متبادل جگہ فراہم کریں ۔ اس تعلق سے ہائی کورٹ اور سپریم کورٹ کے فیصلے بھی ہیں کہ جب تک کہ کوئی متبادل جگہ فراہم نہیں کی جاتی انہیں نہ ہٹایا جائے ۔ اسی طریقہ سے چارمینار کے پاس روڈ کو توسیع کرنے کیلئے جو پلان تیار کیا گیا ہے اسمیں چوڑیوں کی چند دوکانیں آرہی ہیں اور محکمہ ریونیو کی جانب سے دوکانیں خالی کرنے کیلئے نوٹسس جاری کردی گئیں ہیں ۔ ہماری پارٹی مجلس اتحادالمسلمین روڈ وائنڈنگ کرنے کے خلاف نہیں ہے اور اس تعلق سے ہمیشہ حکومت کا تعاون کرتی آرہی ہے اور یہاں پر بھی ضرور تعاون کریگی بشرطیکہ اُن دوکانات والوں کو پہلے متبادل جگہ فراہم کی جائے ۔ 14 / مارچ کو چارمینار کے پاس پیڈسٹریل زون بنانے کے تعلق سے اور ناجائز قبضوں کے تعلق سے ایک سوال آیا تھا۔ اُس پر وزیر بلدیہ نے جواب دیتے ہوئے ہمیں یہ تیقن دیا تھا کہ ان لوگوں کو کوئی متبادل جگہ فراہم کئے بغیر نہیں ہٹایا جائے گا ۔ چارمینار کا تحفظ اور اسکو خوبصورت بنانے کیلئے ہم ضرور آپ کا تعاون کریں گے ۔ چارمینار کو خوبصورت بنانے اور اس کے تحفظ کے نام پر ہزاروں مسلمانوں کو بے روزگار کرنے کی کوشش کی جارہی ہے۔ ہماری پارٹی مجلس اتحاد المسلمین اس کی سخت مخالفت کرتی ہے اور مسلمانوں کو روزگار سے محروم کرنے کی مذموم سازش کے خلاف اور غریب دوکانداروں کو انصاف دلانے اور بے روزگاری سے بچانے کیلئے ہم جان کی بازی بھی لگانے کیلئے تیار ہیں۔ میں چیف منسٹر صاحب سے گذارش کرتا ہوں کہ چارمینار کے تحفظ کیلئے اور اولڈ سٹی کے ڈیولپمنٹ کے لئے متعلقہ ایم۔ایل۔ایز اور ایم۔پی۔ کیساتھ مشاورت کرتے ہوئے ڈیولپمنٹ کے کام کو قطعیت دیں ۔ حیدرآباد کی ترقی کیلئے ہم اپنی پراپرٹی دینے کیلئے تیار ہیں ۔ وزیر بلدیہ نے کل اپنے جواب میں یہ تیقن دیا تھا کہ انہیں کوئی متبادل جگہ فراہم کرنے کے بعد ہی کام کا آغاز کریں گے لیکن اسکے باوجود اُن دوکانداروں کو 17 تاریخ کو نوٹسس جاری کردی گئیں ۔ منسٹر صاحب اس ایوان میں تیقن دینے کے باوجود اُن کے تیقن کو خاطر میں نہیں لایا جارہاہے ۔ یہ منسٹر صاحب اور ایوان دونوں کی توہین کے مماثل ہے ۔ فوری ان عہدیداروں کے خلاف قانونی کی جائے اور جو نوٹسس جاری کئے گئے ہیں انہیں فوری with draw کرلیا جائے ۔ مسٹر اکبر الدین صاحب اور ہم سب ملکر چیف منسٹر صاحب سے ملاقات کئے اور انہوں نے ہمیں یہ تیقن دیا ہے کہ ایم۔پی۔ اور متعلقہ ایم۔ایل۔ایز کیساتھ ایک میٹنگ طلب کرونگا ۔

محمد فرید الدین ۔ معزز رکن نے جو تجاویز پیش کئے ہیں میں اس کو نوٹ کرلیا ہوں اور اس پر کاروائی کیلئے متعلقہ منسٹر صاحب کے علم میں لاؤنگا ۔

---

శ్రీమతి డి. కె. అరుణ (గద్వాల)ః అధ్యక్షా, హైదరాబాదు- కర్నూలు మధ్యనున్న నేషనల్ హైవే మీద ప్రతి రోజూ యాక్సిడెంట్లు జరుగుతుంటాయి. దాని వల్ల ఎన్నో కుటుంబాల వాళ్లు, వాళ్ల పిల్లలు అనాథలుగా మిగిలిపోతున్నారు. ఈ రోడ్డు మీద యాక్సిడెంట్లు జరగని రోజు అంటూ లేదు. కనుక ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించడానికి గాను ఈ హైదరాబాదు- కర్నూలుకు చెందిన నేషనల్ హైవే-7ని ఫోర్ లేన్ రోడ్డుగా మార్చేందుకు ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదనలు వున్నాయా? వుంటే ఎప్పుడు చేపడతారు? ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామమోహన్ రావుః అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. విషయాన్ని పరిశీలించి తగు సమాధానం పంపిస్తాను.

శ్రీకొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)ః అధ్యక్షా, ఇది అత్యంత ఇంపార్టెంట్ ఇష్యూ. ముఖ్యమంత్రి గారు, ఈ హౌస్ అంతా మరియు ఈ రాష్ట్రం అంతా కూడా అభినందించవలసిన విషయం అధ్యక్షా. శ్రీమతి సోనియా గాంధి గారి రాజీనామా విషయానికి సంబంధించి ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్స్ గురించి ఇంతవరకు ఈ దేశంలో డెఫినిషన్ రాలేదు. ఎన్నో సంవత్సరాల తరువాత ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్స్ మీద డెఫినిషన్ రాకున్నప్పటికీ ఆమె తన ప్రజా జీవితంలో ఆదర్శాలకు, వ్యక్తిగత విశ్వాసాలకుకట్టుబడి రాజీనామా చేసిన శ్రీమతి సోనియా గాంధి గారిని అభినందిస్తున్నాను. ఈ హౌస్ అంతా కూడా అభినందించాలని మీ ద్వారా నేను కోరుతున్నాను. ఏదైతే క్రిటిసిజం వుందో, ఆమె చేసింది త్యాగం కాదని అంటున్నారో ఇంకా 40 మంది ఎమ్.పి.లు కూడా అటువంటి ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్స్‌ను పట్టుకొని వున్నారు. వారు రాజీనామా చేయకపోయినా ఆమె రాజీనామా చేసినందుకు ఈ హౌస్ అభినందించాలని మీ ద్వారా నేను కోరుతున్నాను.

ఉ.11.10

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నిన్నటి రోజున హైదరాబాదులో వేలాది మంది కిరోసిన్ డీలర్స్ ఊరేగింపు తీయడం జరి గింది. ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో వున్న రేషన్ డీలర్స్ గాని, కిరోసిన్ డీలర్స్ గాని అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35వేల మంది కిరోసిన్ డీలర్స్ వున్నారు. వాళ్లకు లీటర్‌కు పన్నెండు పైసలు అంటే మూడు వేల లీటర్స్ అమ్మితే వాళ్లకు వచ్చేది రూ. 360 లు . అద్దెలు, డిడి ఛార్జీలు, అధికారులు వసూలు చేస్తున్న మామూళ్లు మిగతావన్నీ పోయిన తర్వాత ఈ కిరోసిన్, రేషన్ డీలర్స్‌కు కనీస వేతనం కూడా దక్కక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల కిరోసిన్ కోటా తగ్గించడం వల్ల ఆ షాపుల ఉనికికే ప్రమాదం ఏర్పడే పరిస్థితి వచ్చింది. కావున ఈ రేషన్ డీలర్స్, కిరోసిన్ డీలర్స్‌కు కమీషన్ పెంచవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయాన్ని మానవతా దృక్పథంతో ఆలోచించాలని కోరుతున్నాను. ఏదో పొరపాటున ఈ రేషన్ డీలర్స్ గాని, కిరోసిన్ డీలర్స్ గాని చనిపోతే కుటుంబ సభ్యులకు ఆ షాపులను కేటాయించడం లేదు. లీగల్ హెయిర్ విషయాన్ని మాన వతా దృక్పథంతో ఆలోచించాలి. చనిపోయిన కిరోసిన్ డీలర్స్ ఆరువేల మంది దాకా వున్నారు. కావున ఆ షాపులను వారి కుటుంబ సభ్యులకే కేటాయించాలని కోరుతున్నాను. వాళ్ల షాపుల్లో కిరోసిన్, నిత్యావసర వస్తువులు అమ్మేపుడు వచ్చే తరుగుద ల ఏదైతే ఉందో ఆ తరుగుదలను పూర్తిగా ప్రభుత్వమే భరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, సంబంధిత మంత్రిగారికి పంపించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

SRI P. SUBHASH CHANDRA BOSE (Ramachandrapuram): Thank you, Sir. This is for the kind consideration of the Hon'ble Minister for Law. The Government has sanctioned four fast track courts to some districts keeping in view the pendency of the cases. Out of four, two courts were established at Rajahmundry, one at Amalapuram and another court at Kakinada. కాని పర్మనెంట్ బేసిస్ మీద రాజమండ్రిలోని సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్టును అమలాపురంకు షిఫ్ట్ చేస్తున్నారు. మళ్లీ ఈ అమలాపురం ఫాస్ట్ ట్రాక్ కోర్టును రాజమండ్రికి షిఫ్ట్

చేస్తున్నారు. ఇప్పటికే రాజమండ్రిలో నాలుగు కోర్టులున్నాయి, ఒక కోర్టు షిఫ్ట్ చేసినప్పటికీ కూడా . మళ్లీ ఐదవ కోర్టును కూడా అక్కడ పెడితే అక్కడంత వర్క్‌లోడు లేదు. కాని రామచంద్రాపురం It is centrally located at Alamur Assembly segment. ఆలమూరు , అనపర్తి అసెంబ్లీ సెగ్మెంటది. అందుచేత గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. వర్క్‌లోడు లేని రాజ మండ్రిలో ఐదు కోర్టులు పెట్టేదానికంటె ఒక ఫాస్ట్ ట్రాక్ కోర్టును రామచంద్రాపురానికి షిఫ్ట్ చేయమని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి పంపించి చర్యలు తీసుకుంటాం .

శ్రీ బి. సారయ్య (వరంగల్)ః అధ్యక్షా, మీద్వారా ఆర్థిక శాఖామాత్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. 1980 లో రాష్ట్రంలో వరంగల్, కరీంనగర్, వైజాగ్ లలో మూడు రీజినల్ ఐ హాస్పిటల్స్ శాంక్షన్ అయ్యాయి. ఆ తర్వాత 1990 లో వరంగల్‌లో ఫస్ట్ ఫేజు శాంక్షన్ అయి కట్టడం జరిగింది. అలాగే సెకండ్ ఫేజు కూడా వరంగల్‌లో అయింది. అయితే ఇక్కడ మూడవ ఫేజు ఇంకా కాలేదు. మూడవ ఫేజును పూర్తి చేస్తే కరీంనగర్, వరంగల్, ఆదిలాబాదు ప్రాంతాలకు సంబంధించిన నిరుపేదలకు ఆ హాస్పిటల్ అందుబాటులో వుంటుంది గనుక మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను, ఈ సంవత్సరం బడ్జెటులో పెట్టి దీన్ని శాంక్షన్ చేయించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య ః సార్, నోట్ చేసుకున్నాం, తగు చర్యలు తీసుకుంటాం .

## అర్జీ సమర్పణ

MR. SPEAKER: Lazarus garu petitions. You just mention the gist of it and send.

Ms. CHRISTINE LAZARUS (Nominated) : Yes, Sir. There was LAQ No. 4426 on the 22nd on the Women Divorce Protection Act, 1986 for Muslim women in our State. You asked me to give a petition when I requested. It is said that it will take up six years for most of these cases pending in various courts and driving our women to a lot of misery. So many women in and around family courts and High Court are just waiting for maintenance. Through you I ask the Government to set up some women relief camps because legal awareness is important. I am given to understand that MRO certificate is necessary and I am sure that it is very, very difficult for women to get the certificate.

MR. SPEAKER: You please forward the Petition.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. Inquiry Report of Sri L. Ramachenna Reddy, Retd. Dist & Sessions Judge on Farmers' suicides:

"A copy of the Inquiry Report of Sri L. Ramachenna Reddy, Retired District and Sessions Judge on the circumstances leading to the incidents of farmers' suicides in the State of Andhra Pradesh along with action taken report, as required under Section 4 of the Commission of Inquiry Act, 1952."

2. Notifications issued in GO Ms. No. 785, I & C (Sugar) Dept., dt. 16. 11.2005 and GO Ms No. 49, I & C (Sugar) Dept., dt. 20..2.2006:

"A copy in each of the Notifications issued in GO Ms. No. 785, Industries & Commerce (Sugar) Dept., dt. 16.111.2005 and GO Ms. No. 49, Industries &b Commerce (Sugar) Dept., dt. 20.2.2006 as required under Section 28 (3) of the Andhra Pradesh Sugarcane (RS & P) Act, 1961."

3. Statement of Fiscal Policy:

"A copy of the Statement of Fiscal Policy as required under Section 5 of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005."

SUPPLEMENTARY ESTIMATES:

SRI K. ROSAIAH: Sir, I beg to present:

"The Supplementary Estimates for 2005-2006."

MR. SPEAKER: Supplementary Estimates are presented.

The Half-An-Hour Discussion slated for discussion today has been postponed. Tea Break for ten minutes.

(The House then adjourned at 11.15 A.M for Tea break.)

(The House re-assembled at 11.45 a.m. after Tea Break, with Hon'ble Speaker in the Chair)

## సభా కార్యక్రమము

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా................

శ్రీ నోముల నర్సింహయ్యః ప్రయివేటు మెంబర్సు గుర్తింపు గురించి మీరే గుర్తు చేశారు.

మిస్టర్ స్పీకర్ః ప్రయివేటు మెంబర్సు రిమైండ్ చేశాను.  304 లిస్ట్ అయి ఉంది.  అది అయిపోయిన తరువాత ఇది తీసుకుందాము.

(టిడిపి సభ్యులు లేచి నిలబడి ఎల్లంపల్లి ఫైల్సు సభ ముందు పెట్టాలని సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ నోముల నర్సింహయ్యః రూల్ ప్రకారం 12 గంటలకు పెట్టాలి.  తమరే జ్ఞాపకం  చేశారు.

శ్రీ చాడా వెంకటరెడ్డిః అధ్యక్షా,...........

మిస్టర్ స్పీకర్ః  ఈ రోజు ఫ్రైడే, మీకు సంబందించిన రోజు. It is your day.  But let us finish 304 first.  After 304, we will have a look at it.  బిజినెస్ స్టార్ట్ అయిన తరువాత we will work it out.  First let the business be started.  Now 304, i.e., the matter regarding "Impairment of interests of backward classes due to the negligent attitude of the State Government."

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్ )ః స్పీకర్ సర్, ఈ షార్ట్ డిస్కషన్ ఆన్ ఎల్లంపల్లి జరిగిన తరువాత తమరి వద్ద ఫైల్సు పెట్టాలని డిమాండ్ చేశాము.  ఆ ఫైల్సు మీ దగ్గర పెట్టాలని రెక్వెస్ట్ చేస్తున్నాము.  మా దగ్గర ఉన్న పేపర్సు ఇచ్చిన తరువాత  అవి బోగస్ అని ప్రభుత్వం విష ప్రచారం చేస్తుంది.  ఆ పేపర్సు......

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః లెట్‌మి క్లారిఫై. The issue is closed. 15 రోజులు చర్చ జరిగిన తరువాత  గవర్నమెంట్ సైడు మినిస్టరుగారి దగ్గర ఫైల్సు ఉంటాయని చూడవచ్చని చెప్పడం జరిగింద. The Government said that they would place the files with the Minister.

శ్రీ టి.  దేవేందర్ గౌడ్ః   తమరు అన్నట్టుగా మినిస్టరుగారి దగ్గర పెడతామని ఒప్పుకున్నారు.   సబ్జక్టు రెయిజ్ చేయవద్దని అంటున్నారు.  మేము ప్రిపేర్ అయి ఉన్నాము.  ఆ రోజు లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరుగారు, ముఖ్యమంత్రిగారు కూడా ఏ టైములో అయినా ఇమ్మీడియట్‌గా వెళ్లి చూడమని అన్నారు.  నా రెక్వెస్ట్ ఏమిటంటే మా ఫ్లోర్ లీడర్సును  ఇప్పుడు పిలిచి  ఆ మెడాలిటీస్ ఒకసారి అనుకుందాము. We want to see the files today itself.   మేము ఆఫైల్సు చూడాలని అనుకుంటున్నాము.  వి ఆర్ ప్రిపేర్డ్.  ఆ విధంగా మినిస్టరుగారికి రెక్వెస్ట్ చేయాలని కోరుతున్నాము.

MR.SPEAKER: There are procedures when the files are with the Government. The Government has already agreed in the House that the files would be with the concerned Minister.  On that issue, when you want to see--కలిసి చూస్తారా?  ఇండివిడ్యువల్‌గా చూస్తారా  అనేది కన్‌ఫ్యూజన్ వచ్చింది. The Government has clarified on that.  So you can send a letter to the concerned Minister and definitely after he comes, that issue can be sorted out.

(అంతరాయం)

I am allowing you. దీనిలో ప్రాబ్లమ్ ఏమి ఉంది?

**మ.11.50**

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, శ్రీపాదసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి మంత్రి గారికి లెటర్ ఇచ్చాను, మంత్రి గారితో కూడా మాట్లాడాను. మొడాలిటీస్‌కి సంబంధించి ఆలోచించి చెబుతానని మంత్రి గారు అన్నారు. కాబట్టి వారితో జవాబు చెప్పిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇప్పుడు తమరు ఒక మాట చెప్పారు. కలిసి చూడడం, వేరు వేరుగా చూడడం కాదు సార్. తమరి దగ్గర పెడితే మేము ఫైల్స్ చూస్తామని అన్నాము. తమరి దగ్గర పెట్టడం లేదు కాబట్టి మా అభిప్రాయం చెబుతాము. ఫైల్స్ చూసేదగ్గర we had our own reservations.

శ్రీ వి. వసంతకుమార్ (ఉంగుటూరు): అధ్యక్షా, 15 రోజులు జరిగిన చర్చ సందర్భంగా ఈ సభ యొక్క అత్యున్నత స్థానం అయిన స్పీకర్ గారి మీద రకరకాల అభియోగాలు మోపడం జరిగింది. I am coming back to my notice given to you. స్పీకర్ గారి మీద అభియోగాలు మోపారు, స్పీకర్‌కి దురుద్దేశాలు ఆపాదించారు,...

MR. SPEAKER: That matter is already closed.

SRI V. VASANTH KUMAR: Sir, I want to raise it again because it involves the prestige, dignity and decorum of the House. Sir, the discussion has to be taken now itself.

MR. SPEAKER: The matter is before me. I will examine the issue. Now, 304.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): సార్, నాన్ అఫీషియల్ బిజినెస్.

MR. SPEAKER: Let us finish 304. We are going on to 304 .... Devender Goud garu, the other political parties have also gave their opinions. ప్రభుత్వం దగ్గర ఫైల్స్ పెట్టడం అనేది కొత్త సాంప్రదాయం కాదు. We will follow the same pattern. We have to follow similar procedure. You are a well-versed person. You know all these things.

(INTERRUPTIONS)

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): సార్, ఇక్కడున్నటువంటి పార్టీస్‌లో ఒక పార్టీ they have already communicated to the Minister to fix a suitable time. ఇతర పార్టీలు కూడా ఒక లెటర్ ఇస్తే, he will surely fix up the time and get back ....

(INTERRUPTIONS)

శ్రీ టి. దేవేందర్ గౌడ్: సార్ డిబేట్ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారు, మినిస్టర్ గారు మాట్లాడుతూ:

" అధ్యక్షా, డిమాండ్ ఒప్పుకున్నాము, ఫైల్ పెడతామని అంటున్నాము, అవును ... ఇప్పుడా, తరువాతా? వారిని అడగమనండి, వారికి కన్వీనియంట్‌గా ఎప్పుడు పెట్టమంటే అప్పుడు పెడతాము" అని అన్నారు.

Sir, today we want to see the files. మినిస్టర్ గారు ఎప్పుడు రమ్మంటారో, టైం చెప్పమనండి. మూడు గంటలకు మేము రెడీగా ఉంటాము. మేము ఆ రోజే రిక్వెస్ట్ చేశాము. తమరు కూడా you are kind enough to agree to that. You told that if you are not satisfied with the Government, you can come back to me. హౌస్ 28కి క్లోస్ అవుతుంది. Before that we want to see the files. So, kindly direct the Government in this regard.

దానికోసం మేము ఇన్‌సిస్ట్ చేస్తున్నాము. కాబట్టి మేము ఈరోజు వస్తాము, ఫైల్స్ చూపెట్టాలని తమరి ద్వారా గవర్నమెంట్‌ని రిక్వస్ట్ చేస్తున్నాను. Today itself we want to see the files. Sir, at 3'o Clock we want to see the files.

SRI N. KIRANKUMAR REDDY: Sir, one party has already communicated to the Minister to give a suitable time. Let them also write to the Minister get the time and see the files.

MR. SPEAKER: The matter is very clear. దేవేందర్ గౌడ్ గారు దయచేసి వినండి. గవర్నమెంట్ వ్యూ ఏమిటో చెప్పారు. Already one party has communicated. The other party can ...

శ్రీ జి. కిషన్ రెడ్డి: సార్, ఈరోజు మనం అసెంబ్లీలో నిర్ణయం తీసుకున్నాము. ఈ అసెంబ్లీలో ఫైల్స్ పెట్టమని అడిగాము. ప్రభుత్వం పెట్టము అన్నారు. మీ మీద విశ్వాసం ఉందో లేదో నాకు తెలియదు గాని మినిస్టర్ గారి దగ్గర పెడతామన్నారు. దీనికి సంబంధించి మొడాలిటీస్ అన్ని మంత్రి గారికి రాసి మళ్లీ మంత్రి గారు ...

MR. SPEAKER: Let me clarify that. నార్మల్ ప్రొసీజర్స్ ఉన్నాయి. స్పీకర్ దగ్గర ఫైల్స్ ప్లేస్ చేసినా, మినిస్టర్ గారి దగ్గర ఫైల్స్ ప్లేస్ చేసినా regular procedures are there. ప్రతిసారి కొత్త ప్రొసీజర్స్ ఉండవు. Now, we will go to 304.

(INTERRUPTIONS)

దేవేందర్ గౌడ్ గారు! ఇందులో ఎటువంటి ambiguity లేదు. ఫ్లోర్‌లీడర్స్ మాట్లాడుతూ వారి వ్యూస్ చెప్పారు. The other parties have also expressed .... ఒక పార్టీ రాసామని చెప్పారు, ఇంకొక పార్టీ ....

డా.ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూలు ): ఉత్తరాలు ఎందుకండీ?

MR. SPEAKER: To fix up the time.

(INTERRUPTIONS)

I am sorry. Once the matter is there ... దాంట్లో పెద్ద ఇబ్బంది లేదు. Now, we will go on to the subject.

I request all the Members to kindly co-operate. This is the procedure. Nothing is new. If you want to see it today ....

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, సుబ్బారాయుడు గారు మంత్రిగా ఉన్నప్పుడు పి.పి.ఎ ఫైల్స్ పెట్టారు. అప్పుడు what is the procedure adopted, వారినే చెప్పమనండి. నేనే వెళ్లాను అప్పుడు. మా టైం ప్రకారం వస్తామని మేము రాస్తే, వారు ఒక లెటర్ రాసి ఈ టైంకి రమ్మంటే ఆ టైంకి వెళ్లాను. కావాలంటే వారినే అడగండి. I have gone to his office. This the procedure followed. Whatever be the intention.. the same may be communicated to the Minister by way of a letter and whatever is possible will be done in this regard.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ...........

MR. SPEAKER: Now, 304. Devender Goud garu, the matter is very clear. What is that you want to add?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మా సమస్యను అర్థం చేసుకోండి. ఇక్కడ జరిగిన డిబేట్ సందర్భంగా ఫైల్స్ వాళ్లదగ్గర పెడతామని అన్నారు. కాదు, మీ దగ్గర పెట్టమనండి అని మేము డిమాండ్ చేశాము. మా రిక్వెస్ట్ అల్లా హౌస్ లోపల మేము ఆ ఫైల్స్ చూడాలని మేము చెప్పదలచుకున్నాము. మీరు సాటిస్ఫై కాకపోతే you can come back అని తమరు చెప్పారు. మీకు ఎప్పుడు కావాలంటే అప్పుడు రెడీగా పెడతామని ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. కనుక మేము ఈరోజు రెడీగా ఉన్నాము.

MR. SPEAKER: What is the procedure?

SRI T. DEVENDER GOUD: I will tell the procedure. హౌస్ లోపల మేము ఆఫర్ చేస్తున్నాము. మీరు ఎప్పుడైనా రండి అన్నారు. మేము ఈరోజు మూడు గంటలకు వస్తాము. మేము రెడీగా ఉన్నాము. దయచేసి చూపించమని మీరు చెప్పండి. మీరు డైరెక్ట్ చెయ్యండి. ప్రొసీజర్స్ కోసం ఫ్లోర్ లీడర్స్‌ని పిలవమని చెప్పాము. వద్దు అనుకుంటే దానికి కూడా మాకు అభ్యంతరం లేదు. We are prepared to see the files. ఫ్లోర్ ఆఫ్ ది హౌస్‌లో ప్రామిస్ చేశారు. కనుక గవర్నమెంట్‌కు మీరు డైరెక్ట్ చెయ్యమని మేము రిక్వెస్ట్ చేస్తున్నాము. No more correspondence on this. దరఖాస్తులు పెట్టుకోవడం, వాళ్లు మాకు చెప్పడం .. ఇవన్నీ తప్పించుకోడానికి ప్రయత్నాలు. హౌస్ క్లోస్ కాకముందే ....Sir, we want to see the files.

MR. SPEAKER: The issue is, you want to see the files today. ప్రొసీజర్స్ మీ అందరికీ తెలుసు. గతంలో కూడా ఈ ప్రొసీజర్స్ ఉన్నాయి. That procedure will be adopted.

SRI N. JANARDHANA REDDY : What is the procedure ?

MR. SPEAKER : If you are not aware of the procedure, I will enlighten you of the procedure.

(INTERRUPTIONS)

వారు ఫైల్స్ చూపిస్తామన్నారు, మీరు ఫైల్స్ చూస్తామన్నారు.

మ.12.00

ప్రభుత్వంవారు చూపిస్తామన్నారు. ఒక పొలిటికల్ పార్టీవాళ్లు లెటర్ వ్రాశారు. Definitely. దేవేందర్‌గౌడ్‌గారూ మీరు ఇపుడు వచ్చారు. now you have raised the issue. You wanted to see the files. ప్రొసీజర్ అనేది అడాప్ట్ అవుతుంది. దానిలో ఒక ఫ్లోర్ లీడర్ చెప్పారు మేము ఆల్‌రెడీ రాశామని. ఈ ఫైల్స్ పెట్టడానికి ప్రొసీజర్ ఉంది. మీరు ఒక లెటర్ ఇవ్వండి. You wanted to see the files. మీరు ఇప్పుడే మెన్షన్ చేశారు. మీరు ఎప్పుడు కన్వినెంట్ ఉంటుందనేది మీరు లెటర్ రాయండి. You can write it to the Government. The Government will definitely look into that. They will fix up the time. మీరు వారివద్ద కన్వినెంట్ టైమ్ తీసుకుని ... మీరు ఫైల్స్ చూస్తామంటున్నారు. వారు చూపిస్తామంటున్నారు. అవునండీ, ఇప్పుడు ఒక ఫ్లోర్ లీడర్ వారందరి అభిప్రాయాలు చెప్పారు. దానిని ఆల్‌రెడీ మెన్షన్ ఇప్పుడే చేశారు. please cooperate now. దీనికి సాంప్రదాయాలు, ప్రొసీజర్ అనేవి ఉంటాయి దీనిలో ఇబ్బంది ఏముంది. what is the difficulty in this ?

(టిడిపివాళ్లు వియ్ వాంట్ ఫైల్స్ అంటూ నినాదాలు చేస్తూ తమ తమ సీట్లు వదలిపెట్టారు)

SRI T DEVENDER GOUD : Sir, we want to see the files at 3-00 PM today itself. Kindly direct the Government to show the files as stated by them on the Floor of the House.

మిస్టర్ స్పీకర్ః దేవేందర్‌గౌడ్‌గారూ, మీరిప్పుడే వచ్చి తీర్మానం ఇవ్వమని చెప్పారు. మిగతావాళ్లు కూడా చెప్పారు. But, now, the concerned Minister is not there. You want to see the files and they are willing to show you the files. Then what is the difficulty in this ఇప్పుడు బీసీ వెల్ఫేర్‌పైన మాట్లాడదాము. మంత్రిగారూ.

(Interruptions from TDP Benches)

Devender Goud garu, these are all technical matters. Yourself and the Government have to sort it out. There should not be any problem in this. I have made this point clear to you. Kindly co-operate. We have to go with the agenda.

( Repeated Interruptions)

You are requesting me to direct the Government. How can I do that? There are some limitations. The concerned Minister is also not here. The Government have agreed to show you the files. I believe that there are some procedures involved in this. We have to follow such procedures. You, kindly write to the Government. They will fix up the time.

శ్రీ డి .శ్రీనివాస్ః అధ్యక్షా, సభకు నా అప్పీల్. ఒక మంత్రి ఇక్కడ బీసీ వెల్ఫేర్ మీద చర్చ చేపట్టాలనే ఉద్దేశంతో కూర్చున్నాము. సభలో లేని మంత్రిగారిమీద ఎందుకు. ఇక్కడ ఉన్నటువంటి సబ్జెక్ట్సుమీద చూపించండి. దయచేసి వారికి మరొకసారి మీ ద్వారా అప్పీల్ చేస్తున్నాను. 304 మీద చర్చ జరగనీయండి. తరువాత మంత్రి లక్ష్మయ్యగారు వచ్చిన తరువాత వారు కావాలంటే అప్పుడు మాట్లాడుకోండి. Let us do some business. వెనుకబడిన తరగతుల వారి సమస్య వచ్చినపుడు ఎందుకు ఇలా చేస్తున్నారు? I ask them to kindly co-operate in running the House.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః స్పీకర్ సర్, మంత్రిగారు ఇదే ప్రెమిసిస్‌లో ఉన్నారు. మీరు కాల్ చేయవచ్చు. ఒక వేళ చర్చ జరుగుతున్న సందర్భంలో వచ్చినా మాకు అభ్యంతరం లేదు. మేమేమీ ఇన్‌సిస్ట్ చేయడంలేదు. మంత్రిగారు ఈ రోజు మాకు పర్మిషన్ ఇవ్వాలి . మాకు పర్మిషన్ ఇస్తే మంత్రిగారు కంటిన్యువస్‌గా అక్కడ ఉండాల్సిన పనిలేదు. ఆఫీసర్స్, సెక్రటరీలు ఉంటారు. వారి సమక్షంలో చూడవచ్చు.

మిస్టర్ స్పీకర్ః .దేవేందర్ గౌడ్‌గారూ, your point is well taken. You are a senior Member and well versed in these matters. you know the procedures. అవునండీ. ఇప్పుడే మీరు చెప్పారు. అసెంబ్లీ అయిన తర్వాత ఫైల్స్ చూడవచ్చు. దానిలో ఇబ్బంది ఏమీలేదు.The Government. is willing to show you the files. వెంకటరెడ్డిగారు కూడా ఇచ్చారు, Nomula Narasimhaiah garu, also expressed his view. Firstly, you have not written to the Government and secondly, you came just now to the House and expressing your desire to see the files. How can it be possible? Kindly write to the Government. దయచేసి సహకరించండి.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్ )ః సర్, సర్

మిస్టర్ స్పీకర్ః నరసింహారెడ్డిగారూ

శ్రీ నాయని నరసింహారెడ్డిః  అధ్యక్షా, టిడిపి వారి పద్ధతి బాగాలేదు.  గవర్నమెంటు ఒప్పుకున్నది.  మినిస్టర్‌గారితో వారిద్దరు మాట్లాడుకుని టైమ్ సజెస్ట్ చేసుకోవాలిగాని స్పీకర్‌గారిని ఒత్తిడి చేయడం న్యాయం కాదు.  ఇది కరెక్టు కాదు. మంత్రితోటి మీరు చర్చించుకోండి  స్పీకర్‌ను, సభను డిస్టర్బ్ చేయకండి  ఇది కరెక్టు పద్ధతి కాదు.

శ్రీ చాడా వెంకటరెడ్డిః  అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు ఫైల్స్ పెడతామని చెప్పారు.  తెలుగుదేశం సభ్యులు ఆ రోజు స్పీకర్ ముందు పెట్టాలని చెప్పారు.  ఇప్పుడు ఈరోజు మంత్రిగారి దగ్గర చూడడానికి ఒప్పుకున్నారు.  ఇప్పుడు సభలో మంత్రిగారు లేరు.  వారితో టైమ్ తీసుకుంటే మంచిది.  ఏ అంశాలు కూడా ఈ రోజు చర్చించబడలేదు.  ఇంతకు ముందే ఫైల్స్ మంత్రిగారివద్ద చూపడానికి ఒప్పుకున్నారు కాబట్టి ఇప్పుడు ఫైల్స్ చూడడానికిఅవకాశం ఉంది.

మిస్టర్ స్పీకర్ః  దేవేందర్ గౌడ్‌గారూ ఓస్లీ 304 .

(అంతరాయం)

ఇప్పుడు బీసీ వెల్ఫేర్ పైన 304.   get back to the seats.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః  సర్, తమరి సమక్షంలో జరిగితే మంచిది.  తమరి సమక్షంలో అవసరం లేదనుకుంటే మేము ఇక్కడ మాట్లాడేవాళ్లం కాదు.  హౌస్ డిబేట్‌లో చెప్పారు మీకు కన్వినెంట్ ఎప్పుడుంటే అప్పుడే రండి మేము సిద్ధంగా ఉన్నామని మూడు రోజుల క్రితం  చెప్పారు.  కనుక మేము ఈరోజు సిద్ధంగా ఉన్నాము.  ఇంకా ఉత్తరాలు ఎందుకు?  మా భయం ఏమంటే ఈ సభ నడుస్తున్నప్పుడు ఫైళ్లు చూపాలి.  ఒకవేళ మేము సంతృప్తిచెందకపోతే మీ దగ్గరకు వస్తాము.  ఆ అవకాశం లేకుండా చేయాలని చేస్తున్నారు.
మ 12.10

హౌస్ నడుస్తున్న సందర్భంలోనే మేము ఫైల్స్ చూడాలి.  ఇప్పటికే చాలా తారు మారు చేశారు. కనుక ఫైల్స్ చూడాలి. తమరి ఎదుట వారు అల్‌రెడీ అగ్రీ అయ్యారు.  కనుక మీరు వారికి డైరెక్ట్ చేయండి.  మంత్రి గారు ఇక్కడే ఆఫీసులో తమ ఛాంబర్‌లో ఉన్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః దేవేందర్ గౌడ్ గారూ you have been repeating the same plea. ఇప్పుడు మీరు హౌసుకు వచ్చి ఫైల్స్ చూస్తాము అన్నారు.   The other Floor Leaders have also expressed on the issue. There is no ambiguity; you can sort it out. దీనిలో ఏమీ ఇబ్బంది లేదు.   వారు ఇప్పుడు లేకపోతే  You can always write to him.

(అంతరాయం)

ఔనండీ. మీరు ఫైల్స్ చూడండి.  వారు చూపడానికి ముందుకు వచ్చారు.  అది చెప్పే దానిలోనే మిగతా బిజినెస్ నడపము అంటే  I cannot tolerate this. ఇప్పుడు బ్యాక్‌వర్డ్ క్లాసెస్ పైన 304 మీద మీరు one of you can మాట్లాడితే మాట్లాడండి. Otherwise, I will ask another Member to initiate the debate. మీరు ఎవరైనా మాట్లాడితే మాట్లాడండి.

(అంతరాయం)

మీరు 304 పైన ఎవరైనా  మాట్లాడితే దయచేసి మాట్లాడండి.

(అంతరాయం)

You have just come to the House. మీరు ఇప్పుడు హౌస్‌కి వచ్చి రిక్వెస్ట్ చేశారు. మీకు ప్రొసీజర్ ఏమి ఉన్నదో చెప్పాను. మీకు తెలియదు అని కాదు. మిగతా ఫ్లోర్ లీడర్స్ వారి అభిప్రాయాలు చెప్పారు. మీకు తెలియక కాదు. I am sorry. The matter is very clear. ఏమి జరిగినా ఓపెన్ డిబేట్ జరిగింది. There is no ambiguity. అందరూ దయచేసి సహకరించండి. బి. సి. వెల్ఫేర్ పైన ఇప్పుడు 304 --

శ్రీ డి. నరేంద్ర కుమార్:- మేము అన్నిటికీ కోఆపరేట్ చేశాము. చేస్తాము. మీరు ఫైల్స్ పెట్టించండి.

(అంతరాయం)

MR. SPEAKER: Now, I am straight away going to take up 304. I am sorry. ఇంకా సమయం వృధా చేయడానికి స్కోప్ లేదు. No more on this. సత్యనారాయణ గారూ మాట్లాడండి.

శ్రీ పి. సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్షా,

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు ఏదైనా 304 మీద మాట్లాడితే మాట్లాడండి.

శ్రీ పి. సత్యనారాయణ:- అధ్యక్షా, వారికి బిసిల సమస్యల పట్ల మాట్లాడడానికి శ్రద్ధ లేదు. ఇవ్వాళ వారు అడ్డు పడడం భావ్యంగా లేదు.

(తెలుగు దేశం శాసన సభ్యుల నుంచి మంత్రి గారిని హౌస్‌కి పిలిపించండి అన్న డిమాండ్)

మిస్టర్ స్పీకర్:- మీరు ఇప్పుడు హౌస్‌కి వచ్చి వారిని పిలిపించండి, వీరిని పిలపంచండి అంటే మంచిది కాదు. ఇలా ఎక్కడా జరగలేదు.

శ్రీ పి. సత్యనారాయణ:- అధ్యక్షా, వారికి బిసిల పట్ల శ్రద్ధ లేదు. వారు వాస్తవాలు మాట్లాడడానికి సిద్ధంగాలేరని చెప్పదలచుకున్నాను. వారి యొక్క సంక్షేమం గురించి వీరికి అక్కర్లేదు. వారిలా అడ్డు పడడం మంచిది కాదు.

(తెలుగు దేశం శాసన సభ్యుల నుంచి "we want files", "we want files" అన్న డిమాండ్)

మిస్టర్ స్పీకర్:- సత్యనారాయణ గారూ ఒక్క నిముషం. Kindly go back to your seats. ఇప్పుడు 304 మీద చర్చ కొనసాగనివ్వండి. బిసి ల సంక్షేమం పైన చర్చ ఉంది. అది కొనసాగనివ్వండి.

(అంతాయం)

I have already made the matter very clear. దేవేందర్ గౌడ్ గారూ మీ వ్యూ పాయింట్ చెప్పారు. ఈ విధంగా పట్టింపులు చేయడం బాగా లేదు. Let the discussion on 304 continue. You can sort it out with the Minister concerned.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్ ):- సర్. మళ్లీ వారిని సస్పెండ్ చేయండి.

మిస్టర్ స్పీకర్:- దేవేందర్ గౌడ్ గారూ ఇప్పుడు మీరు హౌస్‌కి వచ్చి talking like this is not correct. పద్ధతులు ఉన్నాయి. సంప్రదాయాలు ఉన్నాయి. వాటిని పాటించండి. The matter is very clear.

(తెలుగు దేశం శాసన సభ్యుల నుంచి "we want files", "we want files" అన్న డిమాండ్)

శ్రీ పి. సత్యనారాయణ:- ఈ నాడు రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం బి.సి ల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం ----

(తెలుగు దేశం శాసన సభ్యుల నుంచి "we want files", "we want files" అన్న డిమాండ్)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి:- 20 రోజుల నుంచి వారి 304 కూడా వస్తున్నది.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అబ్బ, అబ్బ అన్న మాటలు)

బిసి లపైన వీరకి ఎంత ప్రేమ ఉన్నదో , వారు చర్చించడానికి సిద్ధంగా లేరు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పెద్ద భూమి కుంభకోణం జరిగింది. ఐ.ఎమ్.జి భారత్‌కు సంబంధించి ఉంది. వారికి సంబంధించిన 304 సెకండ్ ఇస్యూ ఉంది. అది రాకుండా అడ్డుకోవడానికి చేస్తున్నారు.

(అంతరాయం)

MR. SPEAKER: All of you sit down. No more on this. I am straight away going to take up 304.

(తెలుగు దేశం శాసన సభ్యుల నుంచి "we want files", "we want files" అన్న డిమాండ్)

శ్రీ పి. సత్యనారాయణ:- అధ్యక్షా, ఈ నాడు రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం బిసిల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నది.

(అంతరాయం)

ఈ నాడు ఇటువంటి అనేక కార్యక్రమాలు

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- సత్యనారాయణ గారు ఒక్కనిముషం ఆగండి. దేవేందర్ గౌడ్ గారు I have made the issue abundantly clear. You have reiterated your demand and I have also set the record clear. మీ వ్యూ పాయింట్ మీరు చెప్పారు. You can write to him or let the Minister come so that it can be sorted out. ఇప్పుడే మీరు హౌస్‌కి వచ్చి ఇప్పుడే మీరు చెప్పారు.

(అంతరాయం)

ఇప్పుడు దీనిని ఇలాగే చర్చ కొనసాగించమంటారా? ఇప్పుడు సజెషన్స్ వచ్చిన తరువాత నేను క్లారిఫై చేశాను. ఇప్పుడు మళ్లీ సజెషన్ అంటారు. మళ్లీ ఒక సబ్జెక్ట్‌లోకి వెళతారు. అక్కడ నుంచి అల్లరి. ఇటు నుంచి అల్లరి.

That is

(అంతరాయం)

మీరు ఒక్క నిముషం అంటారు. మీరు ఇటు ఆరోపణ, మళ్లీ అటు నుంచి ఆరోపణ. You have expressed your opinion but the concerned Minister is not here. You can still write to him or convey it to him. ఈ విధంగా మీరు ఒక మాట, అటు నుంచి ఒక మాట తప్ప ఫర్దర్‌గా అయ్యేది లేదు. We have to leave the matter here. మీరు మాట్లాడతాము అంటున్నారు. మినిస్టర్ గారు మాట్లాడతాము అంటారు. ఇందులో ఏమీ లేదు. I have been noticing that you are not sticking to the time and the subject is getting deviated. You have made your point very clear. Now, we

will wait for the Minister and once the Minister comes it can be sorted out. You are all senior Members and you have to understand. Let the House continue.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- ఒక్క నిముషం సర్.

MR. SPEAKER: I will close it after this.

(INTERRUPTIONS)

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, మేము సబ్జెక్టులోకి వెళ్లడం లేదు. ఆ సబ్జెక్టుకు సంబంధించి కాదు. దయచేసి నేను ఈ హౌస్‌లో జరిగిన డిబేట్ పైన తమరి దృష్టికి తెస్తున్నాను. ఆ రోజు ఫైల్స్ అడిగినప్పుడు మేము గతంలో అంగీకారం తెలయజేయలేదు. మేము మీ దగ్గరకు ఫైల్స్ పెట్టించాలని మేము ప్రయత్నం చేశాము.

మ. 12.20

ఎంత ఒత్తిడి చేయాలో అంత ఒత్తిడి చేసే ప్రయత్నం చేశాము. ఫైనల్‌గా గవర్నమెంట్ ' నథింగ్ డూయింగ్. మేము మినిస్టర్ దగ్గరే ఫైల్స్ పెడతాము' అన్నది. ఎప్పుడు పెడతారు అంటే ' మీ కన్వీనియెన్స్ ప్రకారం ఎప్పుడు కోరితే అప్పుడు, మీరు ఎవరు వచ్చినా పెడతాము' అన్నారు. అధ్యక్షా, మా సమస్య కూడా అర్థం చేసుకోండి. హౌస్ యింక మూడు రోజులే వుంది.ఈనెల 28తో ముగియబోతున్నది. ఆరోజు you are kind enough to tell on that day - మీరు శాటిస్‌ఫై కాకపోతే you come back to the House అని తమరు చెప్పారు. ఈరోజు మేము రిక్వెస్ట్ చేస్తున్నాము. కనీసం రేపైనా ఖచ్చితంగా ఫైల్స్ పెట్టించండి. మంత్రిగారు అసెంబ్లీ ప్రెమిసెస్‌లోనే వున్నారు. మంత్రిగారిని చెప్పమని చెప్పండి. మేము ఫైల్స్ చూసిన తరువాత శాటిస్‌ఫై కాకపోతే అప్పుడు మీ దగ్గరకు వస్తాము.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, దీనిలో ఎవరికి ఎటువంటి కన్‌ఫ్యూజన్ వుండవలసిన అవసరం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. ఫైల్స్ మీరుగాని, మీరు ఎవరిని పంపుతే వారు, రిప్రజెంటేటివ్స్ వచ్చి చూడవచ్చును. మేము రెడీగా వున్నాము. We stand by it. మాకు యిప్పుడు తెలుస్తోంది , ఫైల్స్ చూడడానికి యిష్టపడుతున్నారని. ఎందుకంటే నిన్నటివరకు , కాదు, ఇప్పటివరకు వారు ' స్పీకర్ దగ్గర పెడితేనే మేము ఫైల్స్ చూస్తాము. మినిస్టర్ దగ్గర పెడితే ఫైల్స్ చూసే సమస్యే లేదు' అని చెబుతున్నారు. మేము అదే అనుకున్నాము. మంత్రిగారి దగ్గర ఫైల్స్ చూడడానికి తయారుగా వున్నాము అనేటటువంటి వారి సుముఖత యిప్పుడు మాకు తెలిసింది. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మంత్రిగారు లేరు. మంత్రిగారితో కూడా మేము చెబుతాము ' వారు సుముఖత వ్యక్తం చేశారు ' అని . ఖచ్చితంగా మంత్రిగారు వారందరికీ ఉత్తరాలు వ్రాస్తారు. వారితో మాట్లాడతారు. ఫైల్స్ వారికి చూపించడం జరుగుతుంది. ఇందులో ఎటువంటి కన్‌ఫ్యూజన్ లేదు. మా రిక్వెస్ట్ ఒక్కటే. బిసిలకు సంబంధించిన ప్రధాన యిస్యూ 20 రోజులుగా పెండింగ్‌లో వుంది. బిసిలకు సంబంధించిన మంచి చర్చ జరుగుతుందని, ప్రభుత్వం నుండి ఉపయుక్తమైన ప్రకటన వస్తుందని రాష్ట్రం అంతా ఎదురు చూస్తోంది. దయచేసి ఆ సబ్జెక్ట్‌కు పోదాము. మేము ఫైల్స్ చూపించడానికి సిద్ధంగా వున్నాము. ప్రతిదానికి you cannot dictate terms to the Government. మేము ఒప్పుకున్నాము. ఫైల్స్ మీకు చూపిస్తాము అన్నాము. మీరే నిన్నటివరకు, ఈ క్షణం వరకు ' మేము మంత్రి దగ్గర ఫైల్స్ చూడము' అని మాట్లాడుతున్నారు. నిన్నటివరకు ఎన్ని మాటలు మాట్లాడారు సర్ వాళ్లు? ఇప్పుడు ఫైల్స్ చూడడానికి రెడీ అని చెబుతున్నారు. ఇప్పుడు పెడతారా, లేదా అనడం ధర్మం కాదు. ఎస్, మేము ఫైల్స్ పెడతాము. మీకు చూపిస్తాము. మంత్రిగారు మీకు ఉత్తరాలు వ్రాస్తారు. వీరి పరిస్థితి చూస్తూ వుంటే, స్కూల్ లెవెల్ చిన్నపిల్లలు కూడా యిలా వ్యవహరించరు. I am very sorry about them. ప్రతి దానికి పట్టుదల, ప్రెస్టేజ్ ఎందుకు? నిన్న అడిగివుంటే ఈరోజు చూపించే వారము. మీరు అడిగినప్పుడే, రోజు రెండు, మూడు, నాలుగు ప్రశ్నలు వస్తున్నాయి. We too need some time. తప్పకుండా ఫైల్స్ చూపిస్తాము. మొన్నటివరకు వారు ఏమన్నారు? స్పీకర్ గారి దగ్గర ఫైల్స్ చూస్తాము అని అన్నారు. ఇప్పుడు

మంత్రి దగ్గర చూస్తాము అంటున్నారు. తరువాత మంత్రి కూడా అవసరం లేదు. ఆఫీసర్స్ దగ్గర పెట్టండి అంటున్నారు. ఇది ప్రభుత్వం అనుకుంటున్నారా, ఏమి అనుకుంటున్నారు? It is not a private business. ప్రభుత్వం అనేది చాలా బాధ్యత కలిగి వుంటుంది. వారు కూడా బాధ్యతగా వ్యవహరించాలి. ఖచ్చితంగా మంత్రిగారు వుంటారు. మంత్రిగారి ముందు ఫైల్స్ పెడతాము. వారు ఎప్పుడైనా వచ్చి ఫైల్స్ చూడవచ్చు. మీరు ఏవిధంగా పట్టుదలకు పోతున్నారంటే, పోయిన ప్రతిష్టను ఏదో ఒక నెపంతో మేము సాధించుకోగలిగాము అనిపించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది సరియగు విధానం కాదు. దయచేసి బిసిలకు సంబంధించిన యిస్యూ విషయంలో సహకరించవలసిందిగా కోరుతున్నాను.

( ప్రతిపక్ష సభ్యుల నుండి యింటరప్షన్స్ )

MR. SPEAKER: We are now going to 304 on B.C. Welfare.

( ' వుయ్ వాంట్ ఫైల్స్ ' అంటూ ప్రతిపక్ష సభ్యుల నుండి నినాదాలు )

శ్రీ పి. సత్యనారాయణ: అధ్యక్షా, బిసిల సంక్షేమం గురించి జరుగుతున్న ఈ చర్చలో అనేక సమస్యలను గురించి మాట్లాడవలసిన అవసరం వున్నది.

( ' వుయ్ వాంట్ ఫైల్స్ ' అంటూ ప్రతిపక్ష సభ్యుల నుండి నినాదాలు )

( తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం ముందుకు వచ్చి నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్: మీరు ఫైల్స్ చూడవచ్చు. సంబంధిత మంత్రి యిప్పుడు లేరు. మంత్రిగారిని రానీయండి. Let the Minister come. He will fix up the time. This is not proper. మిగతా ఫ్లోర్ లీడర్స్ కూడా వ్రాశారు. టైమ్ ఫిక్స్ చేస్తారు. He will fix up the time. మీరు ఈవిధంగా చేస్తే I am sorry, I cannot help you.

(ఇంటరప్షన్స్ )

బిసి వెల్ఫేర్ మీద చర్చ కొనసాగనీయండి. The Minister concerned is not here. వారు లేరు. వచ్చిన తరువాత You can always talk to him. I cannot fix up the time. నేను టైమ్ ఫిక్స్ చేసేది కాదు. The Government came forward and they will fix up the time. తెలిసి కూడా యిలా అడగడం ఏమిటి? బిసి వెల్ఫేర్ పై 304 టేకప్ చేయాలి. అది చాలా యింపార్టెంట్. బిసి వెల్ఫేర్ గురించి మాట్లాడిన తరువాతే ....

( ఇంటరప్షన్స్ )

వస్తారండీ మినిస్టర్ గారు. వారు వచ్చిన తరువాత మీరు మాట్లాడండి. ఏమిటి ఇది?

( ఇంటరప్షన్స్ )

అవును, ఈపద్ధతి సరియయింది కాదు. గవర్నమెంట్ దగ్గర ఫైల్స్ వున్నాయి. మీరు చూడడానికి ముందుకు వచ్చారు. వారు టైమ్ ఫిక్స్ చేస్తారు. The Minister concerned is not here. He will fix up the time.

( ' వుయ్ వాంట్ ఫైల్స్ ' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు )

What is this? I am Speaker of Andhra Pradesh Legislative Assembly and I am not Post Master. That is the issue between you and the Government. దయచేసి మీ, మీ స్థానాలకు వెళ్లండి. చర్చ కొనసాగనీయండి.

( ఇంటరప్షన్స్ )

అవునండీ, మీరు ఇప్పుడు చెప్పారు. మంత్రిగారు యిక్కడ లేరు. వారు ఫైల్స్ చూపిస్తామన్నారు. మీరు చూస్తాము అన్నారు. చూస్తామని ముందుకు వచ్చారు. Kindly go back to your seats, let the discussion take place. It cannot be done like this. Kindly understand. There are so many important issues, which we have to take up.

(INTERRUPTIONS)

I am sorry, you kindly go back to your seats.

(INTERRUPTIONS)

The House is adjourned to meet at 8.30 a.m., tomorrow.

(Then the House was adjourned at 12.29 p.m., to meet again at 8.30 a.m., tomorrow i.e., Saturday, the 25th March, 2006)